# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 212 | 07 శుక్రవారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




## జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా 2లో

## మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

- తన ఖాతాను నియంత్రించడంపై ఆక్షేపణ
- ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన

న్యూఢిల్లీ,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు.తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపి వేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూప్రకంపనలు

- రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.1గా నమోదు

ఇటానగర్,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో మీటర్ల దూరంలో.. 11 కిలో మీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది.

## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.



## సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం

మంచిర్యాల,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాలజైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు.



## విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

- కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి
- కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

న్యూఢిల్లీ,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. మిగతా 2లో



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

- అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి 2లో

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,ఆగస్ట్6నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

మొదటిపేజీ తరువాయి

సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు. కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్ట్‌లు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు. ఈ సంస్థలు స్థానిక విరాళాలతో పాటు విదేశీ నిధుల ద్వారా ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల పేరుతో ఈ సంస్థలను వేధించడం, ఆస్తులను జప్తు చేయడం వల్ల చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కఠినమైన నిబంధనల వల్ల విదేశీ నిధులు 87 శాతం మేర తగ్గిపోయి వేలాది సేవా సంస్థలు మూతపడ్డాయని, ఇప్పుడు తెస్తున్న ఈ కొత్త బిల్లు వాటిని శాశ్వతంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని థరూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల కోట్లాది మంది పేదలకు అందుతున్న వైద్య, విద్య సేవలు నిలిచిపోతాయని హెచ్చరించారు.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళి

**హుజురాబాద్ ఆగస్టు 06 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్‌లోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలనే మూలబిందువుగా చేసుకుని జయశంకర్ సార్ చేసిన సిద్ధాంత బోధనలే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయని కొనియాడారు.ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, జయశంకర్ సార్ ఆశయాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో.. నీళ్లు, నిధులు, నియామకాలకు ప్రాధాన్యతనిచ్చి పాలించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, పూలే కమిటీ అధ్యక్షుడు చెల్లూరి రఘుచారి, నాయకులు ఇప్పకాయల సాగర్, దేవసాని ప్రియదర్శిని, కొలిపాక క్రాంతికుమార్, సొల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పహాడ్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు పెన్‌పహాడ్ మండలవ్యాప్తంగా గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని, అందించిన సిద్ధాంతాలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో మండల స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో తాసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఎ. జానయ్య, ఎంపీఓ బీస్ రాజేశ్వర్, ఏపీఓ రవి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ తన్నీరు రాంప్రసాద్, ఎంఈఓ నకరికంటి రవి , రాధారెడ్డి,వీరితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయాల సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్. లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రకటన

**తొర్రూరు ఆగస్టు 06(నేషనలిస్ట్ వాయిస్ )**







తొర్రూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్ ను ప్రకటించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి ,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,సేవాభావం, పెంపొందించేఇలాంటి, కార్యక్రమాలుఎంతో, ఉపయోగకరమనిఅన్నారు.విద్యార్థులు చదువుతోపాటు, వ్యక్తిత్వ,వికాసం, సామాజిక, బాధ్యతలను అలవర్చుకుని భావి, భారతపౌరులుగా, ఎదగాలని,ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖఅభివృద్ధికి,ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం, కొనసాగాలనిసూచించారు.ఈకార్యక్రమంలో,మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్,నాయకులు,పాఠశాల.కరస్పాండెంట్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,

# అబ్కారీ శాఖ పనితీరుపై పాలకవర్గం ఆగ్రహం

- బెల్ట్ షాపులకు లైసెన్స్ ఇచ్చారా అంటూ ప్రశ్నించిన సర్పంచ్ పబ్బు సతీష్

ప్లేకార్డు ప్రదర్శిస్తూ సర్వ సభ్య సమావేశంలో నిరసన వ్యక్తం చేసిన సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్ కమలాపూర్:**

ఆబ్కారీ శాఖ నిర్లక్ష్యపు పనితీరుపై కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, భీంపెల్లి సహా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అబ్కారీ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ కమలాపూర్ సర్పంచ్ నిరసన వ్యక్తం చేశారు . సమయపాలన లేకుండా రాత్రి పగలు అక్రమంగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు సాగిస్తుండడంతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అనేక కుటుంబాలు ఆగమవుతున్నాయని బెల్ట్ షాపులు నిషేధించాలని మహిళల అభ్యర్థన మేరకు కమలాపూర్ లో బెల్ట్ షాపులో నిషేధిస్తూ తీర్మానం చేయగా కొందరు తీర్మానాన్ని ధిక్కరించి అక్రమంగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు అని సర్పంచ్ ఆరోపించారు. ఇదే విషయాన్ని సంబంధించి ఆప్కారి పోలీసులకు అనేకసార్లు వినతి పత్రం ఇచ్చిన సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులు అరికట్టాల్సిన ఆప్కారి అధికారులే చోద్యం చూస్తూ బెల్ట్ షాపులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అప్కారి శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి షాపులను పూర్తిగా లేకుండా చేయాలని లేకుంటే ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. భీంపెల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపూర్ గ్రామపంచాయతీ బెల్ట్ షాపుల నిషేధం చేసిన తర్వాత మండలంలో అనేక గ్రామాలు బెల్ట్ షాప్ లో నిషేధిస్తూ తీర్మానం చేశాయి కమలాపూర్ మండలాన్ని ఆదర్శంగా తీసుకొని అనేక గ్రామపంచాయతీలు షాప్ లో నిషేధిస్తూ తీర్మానం చేశాయి. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయం కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి శాఖ అధికారులు మామూళ్ల మత్తులో బెల్ట్ షాపులను పట్టించుకోవడం వదిలేసారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆప్కారి అధికారులు బెల్ట్ షాపులను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టకుంటే అన్ని పార్టీలతో కలుపుకొని ఆందోళన చేస్తామన్నారు.



# బిడ్డకు....తల్లిపాలను మించిన దివ్య ఔషధం.. మరొకటి లేదు. అంగన్వాడీ టీచర్ -పోకల వెంకమ్మ

**నేషనలిస్ట్ వాయిస్ గరిడేపల్లి మండల ప్రతినిధి ఆగస్ట్ 06:**





తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని పుట్టిన గంటలోపు ముర్రు పాలు త్రాగించడం వలన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వయస్సు పూర్తయ్యేంతవరకు కూడా కేవలం తల్లిపాలను మాత్రమే త్రాగించాలని దాని వలన బిడ్డకు మరియు తల్లికి ఆరోగ్యపరంగా కలిగే లాభాలను ఆమె గర్భిణీ బాలింతలకు వివరించారు. బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తింటే, తల్లి ఆరోగ్యంగా ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.ప్రతి తల్లి కూడా తన బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం తల్లి పాలను మాత్రమే త్రాగించాలని, ఆ విధంగా బిడ్డకు తల్లిపాలను త్రాగిస్తే, బిడ్డ ఆరోగ్యంగా ఉండటం తో పాటు,తల్లీ బిడ్డల మధ్య కూడా ఆప్యాయత అనురాగాలు, మమతానుబంధాలు పెరుగుతాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి, తాళ్ళ అనిత,ఆయాలు గోవిందమ్మ,నాగమణి, మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 6 ఆగస్టు (నేషనలిస్ట్ వాయిస్ )**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారంమంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో అఖిలభారత విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ సంఘంజిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, మండల అధ్యక్షులు వేయిగండ్ల రవి, ప్రధాన కార్యదర్శి బండోజు లక్ష్మీనరసయ్య, కోశాధికారిఅగ్రో నరసయ్య,గౌరవ అధ్యక్షులు యశోద గురువయ్య,నాయకులు కట్ట వెంకటేష్,మందపల్లి వీరాచారి,అజయ్,చందు, ఉప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో ఆగస్టు 9 నుంచి 11 వరకు శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల జాతర

## -మూడు రోజుల పాటు వైభవంగా వేడుకలు -భక్తులకు ఘన స్వాగతం

## -ప్రత్యేక పూజలు, బోనాలు, గావు రంగం, ఒగ్గు కథ ప్రధాన ఆకర్షణలు







**తూప్రాన్, ఆగస్టు 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల జాతర ఈ నెల ఆగస్టు 9 నుంచి 11వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జాతర నిర్వహణ కమిటీ వెల్లడించింది. ఈ మేరకు జాతర ఆహ్వాన శుభపత్రికను విడుదల చేశారు. ఆధ్యాత్మిక శోభ, సంప్రదాయ వైభవం, భక్తిశ్రద్ధల నడుమ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చాంద్రమాన పరాభవ నామ సంవత్సరం ఆషాఢ బహుళ ఏకాదశి (ఆదివారం) నుంచి చతుర్దశి (మంగళవారం) వరకు జరిగే ఈ జాతరకు తూప్రాన్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. జాతర మొదటి రోజు ఆగస్టు 9 (ఆదివారం) ఉదయం 7 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం అఖండ దీప స్థాపన, అమ్మవారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, మంగళహారతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం సంప్రదాయ బండ్లు, బోనాల సమర్పణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ జరుగుతాయి. ఆగస్టు 10 (సోమవారం) ప్రాతఃకాల పూజల అనంతరం జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గావు రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రతి ఏడాది అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. ఆగస్టు 11 (మంగళవారం) బౌరమ్మ పూజలు, సాంప్రదాయ ఒగ్గు కథ ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తెలంగాణ జానపద సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ కార్య క్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని భారీ విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రద్దీ నియంత్రణ తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తూప్రాన్ పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. జాతరకు విచ్చేసే ప్రతి భక్తుడికి ఘన స్వాగతం పలుకుతామని తెలిపారు. భక్తి శ్రద్ధలకు ప్రతీకగా నిలిచే శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల జాతరను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జాతర నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# SASA యాప్ ఎంట్రీలపై TVAE JAC ఆందోళన

## డీఈ దశరథ్‌కు మెమొరాండం సమర్పణ

**తూప్రాన్, ఆగస్టు 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ఎూూజు జేూజ తూప్రాన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తూప్రాన్ డివిజన్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, డివిజన్ పరిధిలోని ఆర్టిజన్స్, సబ్‌స్టేషన్ ఆపరేటర్లపై ూూూా యాప్‌లో లాగ్‌బుక్ ఎంట్రీలు చేయాలని బలవంతంగా ఒత్తిడి తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అనంతరం డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (డీఈ) దశరథ్‌కు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ూూూా యాప్ ద్వారా అదనపు బాధ్యతలను కార్మికులపై మోపడం వల్ల పనిభారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాప్ టాప్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్ వంటి అవసరమైన పరికరాలను అందించడంతో పాటు ప్రతి సబ్‌స్టేషన్‌కు నాలుగో సబ్‌స్టేషన్ ఆపరేటర్‌ను నియమించిన తర్వాతే ూూూా యాప్‌లో లాగ్‌బుక్ ఎంట్రీలు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే అన్ని సబ్‌స్టేషన్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ బి.ఎన్. స్వామి, తూప్రాన్ డివిజన్ చైర్మన్ రాజిరెడ్డి, కన్వీనర్ హరికాంత్ గౌడ్‌తో పాటు డివిజన్ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# పొలంలో విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి

**తూప్రాన్, ఆగస్టు 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**




తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన విషాద ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన జింక నాగార్జున (28) పొలం వద్ద నేలపై పడి వున్న విద్యుత్ వైరుకు కరెంటు లేదని భావించి దానిని పక్కకు తొలగించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో వైరులో విద్యుత్ ప్రవహిస్తుండటంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తూప్రాన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఆగస్టు 10 జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సీఐటీయూ

**తూప్రాన్, ఆగస్టు 6. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తూప్రాన్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యం లో జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాన్ని విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొ రేట్ అనుకూల విధానాలను అవ లంబిస్తూ రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల ప్రయోజ నాలను విస్మరిస్తోందని ఆరోపించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, రైతు రుణమాఫీ చట్టం తీసుకురావాలని, పంటలకు గిట్టుబాటు ధర, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం దానిని బలహీనపరిచే నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, పేదల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే చర్యలను నిలిపివేయాలని కోరారు. అలాగే కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం కార్మిక హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ఎం. నర్సింలు, రవీంద్ర ప్రసాద్, స్వామి, జీవన్, అశోక్, రజనీకాంత్, రాజిరెడ్డి, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాల--2లో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సిరిమనీ

**తూప్రాన్, ఆగస్టు 6, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తూప్రాన్‌లోని శ్రీచైతన్య పాఠశాల--2లో గురువారం ఇన్వెస్టిట్యూర్ సిరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి తూప్రాన్ మండల విద్యాధికారి (ఎంఈఓ) డాక్టర్ పార్వతి సత్యనారాయణ, శ్రీచైతన్య స్కూల్స్ కొంపల్లి జోన్ ఏజీఎం కె. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ డాక్టర్ పార్వతి సత్యనారాయణ మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, అది గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజినీర్లుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. శ్రీచైతన్య స్కూల్స్ కొంపల్లి జోన్ ఏజీఎం కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సేవాభావాన్ని అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో శ్రీచైతన్య విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. కార్య క్రమంలో భాగంగా ఎన్నికైన స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్లు, హౌస్ వైస్ కెప్టెన్లు తదితర విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, శాష్‌లు ధరింపజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా గాయకుడు గద్దర్ కు ఘన నివాళి

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

భారతదేశ అట్టడుగు ప్రజలను చైతన్య పరచడానికి అనేక రచనలు చేసి, తన గళం ద్వారా ప్రజలకు వినిపించి వారిని చైతన్యవంతులుగా చేయడానికి నిరంతర కృషి సల్పిన ప్రజా గాయకుడు గుమ్మడి విఠల్ రావు అలియాస్ గద్దర్ మనందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర డి పి ఆర్ టి యు నేత బూరుగు జమలయ్య అన్నారు. గురువారం నాడు గంపలగూడెం మండలంలో ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పలు సినిమాలలో కార్మిక కర్షక ఉత్తేజ పూరిత పాటలు పాడి ప్రజల మెప్పు పొందారు గద్దర్. తెలంగాణ రాష్ట్ర సాధన మలి పోరాట ఉద్యమంలో తన స్వర గానంతో గద్దర్ తెలంగాణ ప్రజలలో చైతన్యం కలిగిం చారు.

# మునుగోడులో నేడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పర్యటన

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు/చౌటుప్పల్ ఆగస్టు 6**



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుక్రవారం (7-8-2026) నల్గొండ జిల్లా చండూరు,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంతాల్లో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ముందుగా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చండూరులో నిర్వహించే చేనేత ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అనంతరం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని అధికారులతో కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర అసోసియేట్స్ (బిల్డింగ్ డిజైనింగ్ అండ్ ల్యాండ్ సర్వేయింగ్) కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రారంభించనున్నారు. అనంతరం చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లిలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి. మామ ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

# కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సాయిని మల్లేశం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి,పార్టీ చీఫ్ రామచంద్రరావు కి అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడం పట్ల సాయిని మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు , జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా , రాష్ట్ర స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సాయిని మల్లేశం స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు తగిన కార్యాచరణతో అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తామని తెలిపారు.అలాగే తనకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మార్గదర్శకులు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే తన జీవిత ధ్యేయంగా భావించి, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా జయశంకర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్, గొట్టిముక్కల వెంకటరమణ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ రామోజు రవీంద్రాచారి, శ్రీమంతుల సదాశ్రీ, తిప్పారపు శ్రీనివాస్, గద్దే జగదీశ్వరాచారి, కట్ట రవీందర్, కనపర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6**

గురువారం శ్రీ రక్ష హాస్పిటల్ మేనేజర్ శ్రీమతి మౌనిక జన్మదినం సందర్భంగా విషయం తెలుసుకున్న శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి.వి.) శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మౌనిక ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలు, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ ఏడుకొండలు , డాక్టర్ కాశీ విశ్వనాథ్ , పద్మ , ఉష, గజ్జెల శ్రీనివాస్ , నాగేశ్వరావు , శ్రీకాంత్ పాల్గొని మౌనిక కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# కొత్తగట్టులో కోతుల బీభత్సం.. దాడిలో వ్యక్తికి గాయాలు, చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**శంకరపట్నం మండలం,ఆగస్టు 6 (నేషనలిస్ట్ వాయిస్) :**



శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గ్రామానికి చెందిన ముల్కనూరు వెంకటేష్‌పై ఆయన ఇంటి సమీపంలో కోతుల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు. దాడిలో చేతులు, కాళ్లపై గాయాలైన వెంకటేష్‌ను కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.గ్రామంలో కొంతకాలంగా కోతుల సంచారం విపరీతంగా పెరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, చిన్నారులు, మహిళలు, వృద్ధులపై దాడులకు పాల్పడడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని వారు తెలిపారు. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా భయపడుతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు వాపోయారు. ఇకనైనా అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో సంచరిస్తున్న కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## విధిగా ప్రోటోకాల్ పాటించాలి

## వసతుల కల్పనలో ఇబ్బందులు రానీయొద్దు

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లికలెక్టర్‌లి మాట్లాడుతూ ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.

**స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి**

వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న




ఉత్పత్తులను ప్రదర్శించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలకు విద్యార్థులకు మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు: సీడీపీఓ కవిత

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పట్టణ ప్రాజెక్టు పరిధిలోని కోతిరాంపూర్ సెక్టార్ లక్ష్మీనగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం 'అమ్మ మాట - అంగన్వాడీ బాట' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలు అధికారికంగాపునఃప్రారంభించబడ్డాయని శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కవిత తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో విద్యను బోధిస్తున్నామని చెప్పారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాల వలన పిల్లల్లో మేధో శక్తి అభివృద్ధి చెందుతుందని, మంచి అలవాట్లు, తోటి పిల్లలతో కలిసిమెలిసి ఉండే తత్వం అలవడతాయని పేర్కొన్నారు. అంగన్వాడీలలో కొత్త పాఠ్యప్రణాళిక (కరిక్యులం) అందుబాటులోకి వచ్చిందని, ప్రస్తుతం కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి-సత్యనారాయణ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో కొత్త పిల్లల నమోదు కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమ ముగింపులో ఐదేళ్లు నిండిన చిన్నారులకు విద్యారంభ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత, స్థానిక కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి-సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆర్పీలు , ఏఎన్ఎం , పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.



# సత్యప్రసాద్ కి నివాళులు అర్పించిన రాయల నాగేశ్వరరావు, నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6**

ఖమ్మం నగరంలోని బొమ్మ విద్యా సంస్థల వైస్ చైర్మన్ సత్యప్రసాద్ మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సంతాపం తెలిపారు..వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల.సౌజన్య,ముదిగొండ సోసైటీ చైర్మన్ తూపాకుల యలగోండ స్వామి,మద్దినేని రమేష్,పంది రాజు తదితరులు పాల్గొన్నారు...



# ప్రజా గాయకుడు గద్దర్ కు ఘన నివాళి

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**



భారతదేశ అట్టడుగు ప్రజలను చైతన్య పరచడానికి అనేక రచనలు చేసి, తన గళం ద్వారా ప్రజలకు వినిపించి వారిని చైతన్యవంతులుగా చేయడానికి నిరంతర కృషి సల్పిన ప్రజా గాయకుడు గుమ్మడి విఠల్ రావు అలియాస్ గద్దర్ మనందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర డి పి ఆర్ టి యు నేత బూరుగు జమలయ్య అన్నారు. గురువారం నాడు గంపలగూడెం మండలంలో ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పలు సినిమాలలో కార్మిక కర్షక ఉత్తేజ పూరిత పాటలు పాడి ప్రజల మెప్పు పొందారు గద్దర్. తెలంగాణ రాష్ట్ర సాధన మలి పోరాట ఉద్యమంలో తన స్వర గానంతో గద్దర్ తెలంగాణ ప్రజలలో చైతన్యం కలిగిం చారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్

## బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టవర్ సర్కిల్లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి ని మల్లేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పడిన తపన, అందించిన మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను చివరి వరకు నరనరాన జీర్ణించుకుని, యువతను, విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించిన గొప్ప సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సామాజిక తెలంగాణ సాధన కోసం , ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, కార్పొరేటర్ వంగల పవన్, వాసల రమేష్ , చంద్రశేఖర్, జితేందర్,కో ఆప్షన్ బల్విందర్ సింగ్,కన్నె కృష్ణ.కటకం లోకేష్,గొట్టిముక్కల రమణ, నాంపల్లి శ్రీనివాస్,బంగారు రాజేంద్రప్రసాద్, గుజ్జేటి శివ , ఉప్పరపెల్లి శ్రీనివాస్, ఆడిచర్ల రాజు,తనకు సాయికృష్ణ, పాదం శివరాజ్,దేవరకొండ అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# తల్లిపాలే బిడ్డకు అమృతం అంగన్వాడి టీచర్ ఝాన్సీ

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్:**

తల్లిపాలే బిడ్డకు అమృతం అని అంగన్వాడి టీచర్ ఝాన్సీ అన్నారు.మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండాలో గురువారం అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యత, శిశువుల పోషణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఆమె అన్నీ తానై ముందుండి నడిపించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీ మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు మొదటి వ్యాధి నిరోధక టీకా లాంటివని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు ఎంతో పవిత్రమైనవని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృధా చేయకుండా శిశువుకు పట్టించాలని తల్లులకు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు మూఢనమ్మకాలను వీడి, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాంరెడ్డి, ఉపాధ్యాయురాలు ఎం. మాధవి మాట్లాడుతూ.. తండాలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై అంగన్‌వాడీ సిబ్బంది తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను,అవగాహన కార్యక్రమాలను అభినందించారు.అనంతరం ఆశా వర్కర్ జి. ఇందిరా ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ దివ్య, రజిత, శ్రీదేవి, శాంతి ,స్వాతి ,భూక్య దివ్య తండాకు చెందిన గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బిజెపి ప్రభుత్వ హయాంలో సామాజిక న్యాయం లేదు పేద ప్రజల బ్రతుకులకు భద్రత లేదు

- సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి- కరీంనగర్ లో సిపిఐ ప్రచార జాతాను ప్రారంభించిన చాడ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పెట్టుబడిదారులకనుగుణంగా,కార్పోరేట్ శక్తుల కనుసన్నల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని, ఆదానీ,అంబానీల మాయలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పడ్డాడని, ప్రజలకు సామాజిక న్యాయం లేదని,పేదల బ్రతుకులకు భద్రత కరువైందని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతను గురువారం కరీంనగర్ నగరంలోని పద్మనగర్ వద్ద ప్రచార జాతా ను చాడ వెంకటరెడ్డి సిపిఐ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన తెలియజేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా పాదయాత్రలు,ప్రచార యాతలు,పోరు బాట కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని,కరీంనగర్ జిల్లా లో అన్ని మండలాల్లో ప్రచార జాతా నిర్వహించడానికి జాతా ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని,ఎన్నికలకు ముందు దేశ అభివృద్ధి,ఉపాధి అవకాశాలు,ప్రజా సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు పరచడం లేదని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరల బారాన్ని ప్రజలపై వేస్తుందని,దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలపై మోయలేని భారంగా మారుతుందని,పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రజల ఆదాయం పెరగడం లేదని, రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోవడం మూలంగా యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని,వారి భవిష్యత్తు అనిచ్చితితో మిగిలిపోతుందనే భయాందోళనకు గురవుతున్నారన్నారు. రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తే దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర ఆందోళన నిర్వహించారని ఆందోళన కార్యక్రమాల్లో 750 మందికి పైగా రైతులు మృతి చెందారని, ఆ సందర్భంగా ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ రైతులకు కనీస మద్దతు ధర చట్టం తెస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని,ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేయడానికి సమ్మెహక్కులు తొలగించడానికి కుయుక్తులు పన్నుతున్నారని,వారిహక్కులను,చట్టాలను పరిరక్షించాలని, స్వయంగా సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో సామాజిక న్యాయం కొరబడుతుందని, పేదలకు కూడు,గుడ్డ,నీడ కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎటు పోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.దళిత, ఆదివాసీలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని వాటిని నిలిపివేయాలని, డబ్బున్నవారే అధికారం చలాయిస్తున్నారని,



ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారని, డబ్బులేని పేదవారు కనీసం సర్పంచులుగా కూడా గెలవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంద్రజిత్తు గుప్తా హోం మంత్రిగా ఉన్నప్పుడు ఒక కమిటీ వేసినారని, అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ప్రభుత్వమే భరించాలని సూచించారని ఆ సూచనలను అమలు చేయకపోవడం మూలంగా అనేకమంది పెట్టుబడిదారులు అధికారాన్ని చేయించుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనీ డిమాండ్ చేశారు.పశ్చిమ బెంగాల్లో 70 లక్షల ఓట్లను తొలగించి బిజెపి అధికారాన్ని చేజిక్కించుకోవడం చూస్తే ఈవీఎంలపై అనుమానం కలుగుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం వామపక్ష ప్రగతిశీల శక్తులను ఐక్యం చేయడం కోసం సిపిఐ పెద్దన్న పాత్ర పోషిస్తుందని, ఇండియా కూటమి కూడా బలోపేతం చేయడం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీ నడిబొడ్డున బిజెపి పరిపాలనను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం సిపిఐ శ్రేణులు,ప్రజలు పెద్దయెత్తున ఢిల్లీకి తరలి రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అనేక మంది ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,అర్హులైన ప్రతీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,వృద్ధులు,వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు లేక ఎదురు చూస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఇవ్వాలని వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి,టేకుమల్ల సమ్మయ్య,నాగెల్లి లక్ష్మారెడ్డి,పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,మచ్చ రమేష్,బామండ్లపెల్లి యుగేందర్,నాయకులు పోలోజు రంజిత్,బాకం ఆంజనేయులు,చెంచల మురళి,కసిబొజుల సంతోష్ చారి,మామిడిపెల్లి హేమంత్,నునావత్ శ్రీనివాస్, సావిత్రి,సంధ్య,మల్లిక,భాగ్య,శోభా, లక్ష్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

## - బాలల రక్షణే ప్రథమ ప్రాధాన్యత

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శోభారాణి అధ్యక్షతన గురువారం "గ్రామ బాలల పరిరక్షణ కమిటీ" సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో బాలల సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించి, అధికారులకు, కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు.0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు మెరుగైన రక్షణ, సంరక్షణ సేవలను అందించడం. సెమీ-అర్బన్ ప్రాంతాలు అనాథ (ఆర్ఫన్) పిల్లల సమగ్ర డాటా సేకరణ చేపట్టడం. బాల్య వివాహాలు జరగకుండా కట్టడి చేయడం., గ్రామంలో బాల కార్మికులు భిక్షాటన చేయించే పిల్లలు ఎవరూ లేకుండా చూడటంతో పాటు, బడి బయట ఉన్న (డ్రాప్-అవుట్) పిల్లలను మళ్లీ బడిలో చేర్పించేలా గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, పల్లె దవాఖాన డాక్టర్ జవేరియా, ప్రధానోపాధ్యాయులు ఉమా, అంగన్వాడీ టీచర్ అరుంధతి, ఆశా కార్యకర్తలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# చిట్కుల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

## ఘన స్వాగతం పలిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. గ్రామ ప్రజలు

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలనీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గురువారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో యూనిఫామ్ పంపిణీ పూర్తి చేయాలి

- -"అపార్" నమోదు వేగవంతం చేయాలి
- -95 శాతం విద్యార్థుల హాజరు ఉండాలి
- -మౌలిక సదుపాయాలు సమీక్షించాలి
- - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

సెర్ఫ్, విద్యా శాఖ ఉన్నతాధికారులతో డిఆర్డిఏ, మెప్మా, జిల్లా విద్యా శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్డిఏ, మెప్మా, విద్యా శాఖ సమన్వయంతో యూనిఫామ్ పంపిణీ పూర్తి చేయాలని, పంపిణీకి ముందు యూనిఫామ్ నాణ్యతను పరిశీలించాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలియజేసే "అపార్" నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆధార్ లో పొరపాట్ల వల్ల రిజిస్ట్రేషన్ ఆలస్యమైతే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆధార్ సరి చేయించాలని, ప్రధానోపాధ్యాయులు ఈ బాధ్యత తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, 95 శాతం విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక




సదుపాయాలను ఎంఈఓలు పరిశీలించాలని, అవసరమైన చోట వసతులు కల్పనకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వర్షాల కారణంగా పాఠశాలలో ఇబ్బందులు లేకుండా చూడాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం కావాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలల్లో నిర్దేశిత లక్ష్యం నిండే వరకు విద్యార్థులను చేర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యా శాఖ ఉన్నతాధికారుల మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహిస్తూ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా విద్యాధికారి చైతన్య జైని, ఏ.డి ప్రశాంత్ రెడ్డి, కో ఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎమ్.ఈ.ఓలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం: కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నల్గొండ ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి కలెక్టర్ బి. చంద్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన విశిష్ట స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి,డీఆర్వో దశరథ్,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతీలాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు.





# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: విద్యార్థులకు ఎస్ఐ అవగాహన

**శంకరపట్నం మండలం,ఆగస్టు 05 (నేషనలిస్ట్ వాయిస్) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఓటీపీలు, వీడియో కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.ఆశ చూపించడం, బహుమతులు వచ్చాయని చెప్పడం, లేదా భయపెట్టి కేసులు నమోదు చేస్తామని బెదిరించడం వంటి పద్ధతులతో సైబర్ మోసగాళ్లు అమాయకుల నుంచి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండడంతో పాటు, ఏదైనా అనుమానాస్పద ఘటన ఎదురైతే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు




# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే జిఎంఆర్

## పటాన్ చెరులో ఘనంగా జయంతి వేడుకలు.. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**పాటన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘన నివాళులు

- టీ ఎన్జీ ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు
- తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ గుంటుపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6:**

తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా టీ ఎన్జీ ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమాన పరిరక్షణకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు.తెలంగాణ ఉద్యమ తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమానికి సిద్ధాంతపరంగా దిశానిర్దేశం చేస్తూ, ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశవ్యాప్తంగా చాటి చెప్పి ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.ఒక అధ్యాపకుడిగా వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, హక్కుల పట్ల చైతన్యం కల్పించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీ ఎన్జీ ఓ స్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీఓస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, విజయ, కోమలి, వీరన్న, కృష్ణ, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రాజు, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరంల ప్రతినిధులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కి ఘన నివాళులర్పించారు.




# మేయర్ పెట్టిన అక్రమ కేసులో కోర్టుకు హాజరైన యడ్లపల్లి సంతోష్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6**



నాటి మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న అక్రమాలను అఖిల పక్షం యువజన సంఘుల ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. తప్పును ఎత్తి చూపారు అనే ఏకైక కారణంగా నాటి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ పై మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లమల రంజిత్ పై అక్రమ కేసు నమోదు చేశారు.ఆ కేసులో భాగంగా

# మునుగోడులో నేడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పర్యటన

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/చౌటుప్పల్ ఆగస్టు 6**



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుక్రవారం (7-8-2026) నల్గొండ జిల్లా చండూరు,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంతాల్లో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ముందుగా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చండూరులో నిర్వహించే చేనేత ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అనంతరం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని అధికారులతో కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర అసోసియేట్స్ (బిల్డింగ్ డిజైనింగ్ అండ్ ల్యాండ్ సర్వేయింగ్) కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రారంభించనున్నారు.అనంతరం చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లిలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి.మామ ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా శ్రీ కంచర్ల వెంకటేశ గుప్తా నియామకం

**హైదరాబాద్ , ఆగస్టు 06 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ 2026--2028 సంవత్సరాలగాను నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గం లంగర హౌస్ ప్రాంతానికి చెందిన కంచర్ల వెంకటేశ్ గుప్త ను మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్గా నియమిస్తూ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ. నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహాసభ అభివృద్ధి, ఆర్యవైశ్యుల హార్దిక, సామాజిక, రాజకీయ ప్రగతి కోసం చేపట్టే కార్యక్రమాలలో కంచర్ల వెంకటేశ్ గుప్తా చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మహాసభ సభ్యత్వ విస్తరణతో పాటు సంఘ ఐక్యతను బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కంచర్ల వెంకటేశ్ గుప్తా మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, అభ్యున్నతి కోసం మహాసభ లక్ష్యాల సాధనకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులు ఎప్పటికీ బిజినెస్ కాదు, రాజకీయంగా ముందుకు వచ్చి ఎదగాలని నా ఉద్దేశం అని ఆయన అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ, పొలిటికల్ చైర్మన్ ఆగిరి వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



# కరీంనగర్ సమగ్ర అభివృద్దే లక్ష్యం

రాష్ట్ర ఉన్నతాధికారులతో మేయర్ కొలగాని శ్రీనివాస్ విస్తృత స్థాయి సమావేశాలు

సీడీఎంఏ, ప్రధాన కార్యదర్శి, డీటీసీపీ, ఈఎన్‌సీ అధికారులకు నగర అభివృద్ధి ప్రణాళికలపై వినతులు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరాన్ని ఆధునిక, ప్రణాళికాబద్ధమైన, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కలిగిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హైదరాబాద్‌లోని మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయాల్లో రాష్ట్ర ఉన్నతాధికారులతో వరుసగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (జణహీూ) డా. టి.కె. శ్రీదేవి, ×ూూ గారితో పాటు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (ఱజూ), ఇంజినీర్-ఇన్-చీఫ్ (జుచీజ) తదితర ఉన్నతాధికారులను కలిసి కరీంనగర్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.మేయర్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రత్యేక నిధులు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక సహకారం అందించాలని కోరారు.సమావేశంలో ముఖ్యంగా నగరంలోని ఆర్ & బీ రోడ్లకు అత్యవసర ప్యాచ్‌వర్క్, పునరుద్ధరణ పనులు, తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయడం, అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం, విలీన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి దీపాలు, పారిశుధ్య వసతులు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ విస్తరణ, లోతట్టు ప్రాంతాల్లో వరద నివారణ చర్యలు, స్మార్ట్ సిటీ మరియు యూఐడీఎఫ్ పనులను వేగవంతం చేయడం, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ సుందరీకరణ వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించిన మేయర్, ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అక్రమ నిర్మాణాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్ నగర విస్తరణను దృష్టిలో ఉంచుకొని సమగ్ర మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డీటీసీపీ అధికారులను కోరారు. ఇంజినీరింగ్ విభాగంలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ ఇంజనీర్ తదితర ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, అభివృద్ధి పనుల అమలు వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించాలని ఈఎన్‌సీ దృష్టికి తీసుకెళ్లారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అక్కడ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు, విద్యుత్ వీధి దీపాలు వంటి సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఆధునిక ట్రాఫిక్ నిర్వహణ చర్యలకు అవసరమైన అనుమతులు, నిధులు అందించాలని కూడా మేయర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరిన మేయర్, నగర అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను అత్యంత ప్రాధాన్యతతో



పరిశీలించి త్వరితగతిన ఆమోదాలు మంజూరు చేయాలని అధికారులను అభ్యర్థించారు.మేయర్ సమర్పించిన ప్రతిపాదనలను అధికారులు సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రాధాన్యతా పనులను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశాలు కరీంనగర్ నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని, ప్రజల ఆశలకు అనుగుణంగా అన్ని శాఖల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.

# కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ ముట్టడి

కాంగ్రెస్ నాయకులు, అధికారుల కుమ్మక్కుతో ప్రజాధనం దోపిడీ జరుగుతోందని బీఆర్ఎస్ నేతల ఆరోపణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలు, పరిపాలనా వైఫల్యాలపై ఈరోజు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో నగరంలోని పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ, అక్రమ నిర్మాణాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తదితర అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కర్ణాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఖమ్మం కార్పొరేషన్ అవినీతికి అడ్డాగా మారిందని తీవ్రస్థాయిలో విమర్శించారు.వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భారీ ఎత్తున లంచాలు తీసుకుంటూ పట్టుబడిన అధికారుల వ్యవహారం ఖమ్మం కార్పొరేషన్‌లో అవినీతి ఏ స్థాయికి చేరుకుందో ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని అన్నారు. అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఒకటై ఈ దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల ఆశలను దోచుకుంటున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ వినియోగంలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బ్రేక్‌డౌన్ అయిన లేదా వినియోగంలో లేని కార్పొరేషన్ వాహనాల నంబర్లను నమోదు చేసి అక్రమంగా డీజిల్ తీసుకుంటున్నారని, అధికారులు, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై ఆ డీజిల్‌ను సొంత వాహనాలకు వినియోగించడంతో పాటు కొంత డీజిల్‌ను బయట విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యార్థం నగరంలోని పలు ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లతో పాటు వాటికి అనుబంధంగా షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించామని తెలిపారు. ఆ సమయంలో పారదర్శక టెండర్ విధానంలో షాపులను కాంట్రాక్టర్లకు కేటాయించి, వారే ఆయా పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని పూర్తిగా ధ్వంసం చేసి, కాంగ్రెస్ నాయకులు మరియు వారికి సంబంధించిన వ్యక్తులకు మాత్రమే షాపులను కేటాయించి, ప్రజల కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లను మూసివేసే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రజల సౌకర్యాలను పక్కనబెట్టి, ప్రజా ఆస్తులను రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్న వారిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఖమ్మం నగరంలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని, తాగునీటి సమస్యలు, వీధి దీపాలు వెలగకపోవడం, రోడ్ల దుస్థితి, పార్కుల నిర్వహణలో నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలపై చర్యలు లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ అన్ని అంశాలను వినతిపత్రంలో సమగ్రంగా ప్రస్తావించినట్లు తెలిపారు.ఖమ్మం కార్పొరేషన్‌లో జరుగుతున్న ప్రతి అవినీతి, అక్రమంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, ఖమ్మం నగర ప్రజలను సమీకరించి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాలు చేపడతామని పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కర్ణాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, ఆంధ్ర బ్యాంకు చెర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, పల్లా రోజ్ లీనా, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, పసుమర్తి రామ్మోహన్, బుర్రి వెంకట్, మెంతుల శ్రీశైలం ,మైనారిటీ నాయకులు తాజుద్దీన్, భోజట్ల రామ్మోహన్, పాలడుగు పాపారావు, ఊటుకూరి రవికాంత్, బొమ్మెర రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు పొన్నం వెంకటేశ్వర్లు, కొప్పెర





నరసింహారావు, అలాగే దడాల రఘు, వంగాల వెంకట్, వంగవీటి శీను, దేవభక్తుని కిషోర్, షకీనా, గొల్లపూడి రాంప్రసాద్, డోలే సాయి, తోట రమేష్, లింగనబోయిన సతీష్, మిట్టపల్లి రవి, చేతి కృష్ణ, మాటేటి కిరణ్, బలుసు మురళీకృష్ణ, వాంకుడోత్ సురేష్, కందాల వీరేందర్, కార్మిక నాయకులు పాషా,సత్తార్ మియా ,హెచ్చు ప్రసాద్, చిట్టెంశెట్టి పరమేష్, బండారు శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి రవి, పాషా, గడ్డం త్రిలోక్, సద్దాం, కాట్రాల దినేష్, ఆరంపల వీరభద్రం, మోహిన్, ఈశ్వర్, చిన్న మల్లేశం, కోటి, కోలేటి రాధా, తొట్టి కొమరయ్య, మోరంపూడి సాయి, సూత్రాల శీను, నన్నెబోయిన సురేష్, యడెల్లి బిక్షం,విడతల రామ్మూర్తి, సైదా హుస్సేన్, హిమాస్, జానీ, మున్నా, చోటు, చంటి, నారమళ్ల వెంకన్న, అశోక్, టుడేటి లింగరాజు, మాధవి, బురాన్ జావిద్, తలారి కిట్టు, రామాంజనేయులు, రంగాచారి, పోలేపొంగు వెంకట్, తీగల సతీష్ గౌడ్, బుజ్జి అశోక్, భాష, పొంగి వెంకటేశ్వర్లు, తాజ్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాజుల మల్కపురంలో దొంగతనం ఇల్లే లక్ష్యంగా ₹2 వేల నగదు అపహరణ

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్ :**

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో రైతు వ్యవసాయ పనులకు వెళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి నగదు దోచుకెళ్లిన సంఘటన గాజులమల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బండి శంకర్ రెడ్డి బుధవారం ఉదయం తన వ్యవసాయ భూమి వద్దకు పనుల నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి తిరిగి ఇంటికి వచ్చారు. ఆ సమయానికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా, బీరువా తెరిచి ఉంది. అందులో దాచి ఉంచిన ₹2,000 నగదును దొంగలు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. బాధితుడు శంకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ (ూూ×) టి. రాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి అధికారులు,పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయక మన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఐ మొగిలి, ఆర్.ఐ లు సురేష్,రమేష్, ఏ. ఓ,ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, కార్యాలయ సూపరింటెండెంట్ లు,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# బిజెపి ప్రభుత్వ హయాంలో సామాజిక న్యాయం లేదు పేద ప్రజల బ్రతుకులకు భద్రత లేదు

- సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి- కరీంనగర్ లో సిపిఐ ప్రచార జాతాను ప్రారంభించిన చాడ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌ను తెలంగాణ ప్రజలు ఎంతో ప్రేమగా 'తెలంగాణ చిన్నమ్మ' అని పిలుచుకుంటారని, . తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆమె అందించిన అండదండలు, పార్లమెంట్‌లో ఆమె చూపిన చొరవ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఆమెకు ప్రత్యేక స్థానం సంపాదించి పెట్టాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సుష్మా స్వరాజ్ కీలక భూమిక పోషించారని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తెలిపారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో సుష్మా స్వరాజ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ముందుగా సుష్మా స్వరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్ తెలంగాణ వాదనను అత్యంత బలంగా వినిపించారన్నారు. ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న తెలంగాణ ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని, ఇచ్చిన మాట ప్రకారం పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా సుష్మా స్వరాజ్ సహకరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుష్మా స్వరాజ్ 1977లో కేవలం 25 ఏళ్ల వయసులోనే హర్యానా అసెంబ్లీకి ఎన్నికై, ఆ రాష్ట్ర కేబినెట్‌లో అతి పిన్న వయస్కురాలైన మంత్రిగా రికార్డు సృష్టించారని తెలిపారు. 1998లో కొద్దికాలం పాటు ఢిల్లీకి తొలి మహిళా ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. 15వ లోక్‌సభలో (2009–2014) ప్రతిపక్ష నాయకురాలిగా బాధ్యతలు నిర్వర్తించారని, నరేంద్ర మోదీ తొలి కేబినెట్‌లో విదేశాంగ శాఖా మంత్రిగా విశేష



సేవలందించి "ప్రజల మంత్రి"గా ప్రశంసలు అందుకున్నారన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో సుష్మా స్వరాజ్ అందించిన చారిత్రక సహకారాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు మాసం గణేష్, మంగళ పవన్, తోట అనిల్, టింకు బిజెపి నాయకులు మధుకర్ అన్నాడి రాజిరెడ్డి, బల్వీర్ సింగ్, కటకంలోకేష్, గుంజేటి శివ,అరిచేర్ల రాజు, మాడిశెట్టి సంతోష్, ఉప్పరపల్లి శ్రీనివాస్,అజయ్, ఈసంపల్లి మహేష్ ,సమరసింహారెడ్డి యువమోర్చా జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, శశి వెంకటేష్, నాగరాజ్ వినయ్, కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నల్గొండ ఆగస్టు 6**



తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త,ఉద్యమకారుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం,సామాజిక న్యాయం,ప్రాంతీయ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు,సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన విలువలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఏ.ఓ శివ ప్రసాద్,ఎస్బి డిఎస్పీ మల్లారెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐ లు,ఆర్.ఐ లు,మినిస్టీరియల్ సిబ్బంది,మహిళా పోలీసు సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారికి ఘన నివాళులర్పించారు.

# టిఆర్ఎస్ సంకల్ప సభకు భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల నుండి గురువారం టిఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క చేపట్టనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ మజీద్ ఆధ్వర్యంలో 200 మంది వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరగబోయే సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ తెలంగాణ భవిష్యత్తు దిశను మార్చే ఒక మహా యజ్ఞం అన్నారు. కవితక్క స్థాపించిన తెలంగాణ రక్షణ సేనలో సామాజిక న్యాయానికి అత్యున్నత ప్రాధాన్యత కల్పిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువతకు రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో బాధ్యతల్లో సముచిత స్థానం కల్పించడం ద్వారా సామాజిక న్యాయ సాధనకు బలమైన పునాది వేయడానికి కవితక్క సంకల్పం పెట్టుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు కష్టపడి విద్య, వైద్యానికి పెడుతూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పాంచ జన్యం ప్రవేశపెట్టి ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం అనే పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడానికి కవితక్క కంకణం పెట్టుకోవడం జరిగిందన్నారు. సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో బీసీల హక్కులు, వారి రాజకీయ సాధికారత, భవిష్యత్ కార్యాచరణపై కవితక్క కీలక సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువత కవితక్క ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుసుమ విష్ణు, మార్వాడి దేవరాజు, జావీద్, బైరి రాజేష్, కొర్రి రమేష్, అశోక్, తోట కనకయ్య, మండేపల్లి రవి, బండి శ్రీహరి, రేణుక, మంగవ్వ, లాస్య, భూపతి, మోహన్, హాజీ బాబా, రఫిక్ లతోపాటు 200 మంది తరలి వెళ్లారు.



# చెరువుగట్టు అగ్నిప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం

## ఆర్యవైశ్య సంఘం మానవతా సహాయం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నార్కట్ పల్లి మండలం ఆగస్టు 6**

ఇటీవల నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలను చండూరు మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పరామర్శించారు. బాధిత కుటుంబాలకు సంఘం తరఫున తక్షణ సహాయంగా రూ. 1,50,000 ఆర్థిక సాయం అందజేసి,వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించి తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తేలుకుంట్ల జానయ్య,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్,తాడిశెట్టి వెంకన్న, తాడిశెట్టి సంతోష్,దాచేపల్లి సంపత్,వాసా రాంబాబు, తడక మల్ల శ్రీధర్, బికుమండ్ల విశ్వనాథం, నార్కట్‌పల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు బిళ్లకంటి శ్రీకాంత్,పసునూరి శ్రీనివాస్, బండారు రాంబాబు, చిట్యాల కనకదుర్గ గుడి డైరెక్టర్ బలేది సత్యనారాయణ, చెరువుగట్టు దేవాలయ డైరెక్టర్ ఇడుకుళ్ల సంపత్, చెరువుగట్టు సత్రం అధ్యక్షుడు రంగా సీతయ్యతో పాటు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో భువనగిరికి సిబ్బంది కొరత..

**విద్యుత్,నీటి సరఫరా, పారిశుధ్యంపై కౌన్సిల్‌లో పూజిత గళం**

**35 వార్డుల్లో సమస్యల పరిష్కారానికి సిబ్బంది సరిపోవడం లేదని ఆందోళన**

**వెంటనే అదనపు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 06.**

యాదాద్రి భువనగిరి జిల్లా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భువనగిరి పట్టణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుధ్య సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రస్తుతం ఉన్న సిబ్బందితో ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం సాధ్యం కావడం లేదని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. ప్రజల నుంచి ప్రతిరోజూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని, అత్యవసరంగా అన్ని విభాగాల్లో సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ విభాగంలో భువనగిరి పట్టణ పరిధిలో సుమారు 6 వేల నుంచి 9 వేల వరకు స్ట్రీట్‌లైట్ పోల్స్, 280 మాన్యువల్ ఆన్–ఆఫ్ స్విచ్‌లు, 100 ఆటోమేటిక్ ఆన్–ఆఫ్ వ్యవస్థలు ఉన్నాయని తెలిపారు. ఒక స్ట్రీట్‌లైట్ మరమ్మతు చేయాలంటే పోల్ ఎక్కే వ్యక్తి,నిచ్చెన పట్టుకునే వ్యక్తి,ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరా నిలిపే వ్యక్తి ఇలా కనీసం ముగ్గురు అవసరమవుతారని వివరించారు. దీంతో ఒక్క బృందం రోజుకు పరిమిత సంఖ్యలో మాత్రమే సమస్యలను పరిష్కరించగలు గుతోందన్నారు. అక్టోబర్–2024లో ఆరుగురు టెక్నికల్ సిబ్బంది పనిచేసేవారని,ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా కనీసం 12 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. తాగునీటి సరఫరా విభాగంలో గతంలో తొమ్మిది మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం నలుగురే పనిచేస్తున్నారని,అందులో ఇద్దరు మేస్త్రీలు,ఇద్దరు వర్కర్లు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. 35 వార్డుల్లో ప్రధాన పైప్‌లైన్ లీకేజీలు, పైపులు పగిలిపోవడం, తాగునీటి సరఫరా అంతరాయాలు వంటి సమస్యలు వర్షాకాలంలో మరింత ఎక్కువగా ఎదురవుతున్నాయని,ఈ నలుగురు సిబ్బందితో వాటిని పరిష్కరించడం అసాధ్యమని చెప్పారు. కనీసం తొమ్మిది మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. పారిశుధ్య విభాగంలోనూ వర్షాల కారణంగా మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడం,చెత్త నిల్వలు పెరగడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించి కాలువల శుభ్రపరిచే పనులను నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న బర్రె పూజిత జహంగీర్,వర్షాకాల అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలకు వెంటనే ఆదేశాలు జారీ చేసి అదనపు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతి ఉత్సవాలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

ముఖ్య అతిథులుగా లిగౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు అనేక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ఉద్యమంలోపాలుపంచుకున్నరు ఉద్యోగ , వ్యాపార, రాజకీయ ఇలా వివిధ రంగాల మేధావులను కలుపుకొని అన్ని రంగాల వారిని ఒక తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో అందర్నీ భాగస్వాములు చేయడంలో కీలక పాత్ర వహించారు అన్నారు... గౌరవ తెలంగాణ తొలి ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమవుతుందని విశ్వసించి కెసిఆర్ వెంట ఉద్యమంలో సలహాదారుడిగా, మార్గదర్శిగా ఉంటూ నీళ్లు, నియామకాలు, నిధులు ప్రధాన అంశాలుగా అనేకమైన తన రచనల ద్వారా తన ప్రసంగాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధననె తన జీవిత లక్ష్యమని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు తాను జీవించే ఉంటానని జయశంకర్ సార్ అనేక మార్లు అనేవారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు .. దురదృష్టవశాత్తు 2011లో వారు స్వర్గస్తులైన తెలంగాణ ప్రజల మనసులో వారు ఎప్పటికీ చిరంజీవిగా జీవించే ఉంటారు అని ఈ సందర్భంగా అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి గొప్పదనం భావితరాలకు తెలిసేలా వారి సేవలకు గుర్తింపుగా వారిని గౌరవిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ పేరుపై ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాను మరియు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ తెలంగాణలో ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఇట్టి జయంతోత్సవాలలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి ఖాదిర్ ఫాషా,, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.



# 17 వార్డులో మహిళా శిశు సంక్షేమ శాఖ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వంప్రతి సంవత్సరం ఆగస్టు 1 తేదీ నుండి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఆహారం అందులో భాగంగా పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే ముర్రు పాలు శిశువు ఆరోగ్యాన్ని కాపాడటంలో, రోగనిరోధక శక్తిని పెంచటంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించే అమృతం అని అన్నారు. మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే శిశువుకు ఇవ్వాలని అనంతరం తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం శిశువు ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతాయి అని అన్నారు. పూర్వం ప్రతి ఒక్కరు తల్లిపాలనే పిల్లలకు అందించేవారు కానీ ఈ ఆధునిక ప్రపంచంలో కొంతమంది తల్లిపాల ప్రాముఖ్యతను మరిచి లేనిపోని అపోహలతో ఇతర పాలను డబ్బా పాలను పిల్లలకు ఇస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు అని అన్నారు.. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకొని, అపోహలను విడిచిపెట్టి పిల్లలకు తల్లిపాలను ఇచ్చేలా అవగాహన కల్పిస్తున్న తల్లులకు పెద్దలకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు అంగన్వాడి సిబ్బందికి వైద్యులకు ఆశా వర్కర్లకు ఇలా ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.. ఆరోగ్యవంతమైన పిల్లలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదులు అని పిల్లలకు ఆరోగ్యం తల్లిపాలతో వస్తుంది కాబట్టి కచ్చితంగా మహిళలు గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ పుట్టిన పిల్లలకు తల్లిపాలను పట్టిస్తూ వారి ఎదుగుదల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని మరియు చిన్న పిల్లలకు అన్నప్రాస కార్యక్రమాన్ని కూడ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మ రాజ్యం, కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, బత్తుల రమేష్, సిడిపిఓ ఇతర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు మరియు చిన్నపిల్లలు పాల్గొన్నారు..






# ఏబీ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

–నాణ్యమైన వైద్య సేవలు అందించాలి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏబీ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖూనజ)ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ణవీ&ఝా) డా. జి. ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగుల నమోదు, ఔషధాల నిల్వలు, ప్రయోగశాల సేవలు, గర్భిణీలకు అందిస్తున్న సేవలు, టీకాల కార్యక్రమం, పారిశుద్ధ్యం, సిబ్బంది హాజరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న అన్ని వైద్య సేవలను ప్రజలకు నాణ్యంగా, సమయానికి అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని, ప్రతి రోగికి మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని, అధిక రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను వేగవంతం చేయాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమ స్ఫూర్తిని సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో చైతన్యంగా మలచడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. సమాజం పట్ల నిబద్ధతతో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మ సత్యప్రసాద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

బొమ్మ రాజేశ్వరరావు ను ఫోన్లో పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం. బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 6**



ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ విద్యా సంస్థల వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నామ బొమ్మ రాజేశ్వరరావు కు ఫోన్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పి పరామర్శించారు అలానే సత్యప్రసాద్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. సత్యప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ ఆగస్టు 06**

తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నంతా అంకితం చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల సాధనకే అంకితమైందని కొనియాడారు. స్వార్థరహిత సేవ, నిబద్ధత, నిజాయితీతో ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. యువత జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మానాల కిట్టయ్య, తుమ్మనపల్లి శ్రీనివాస్, మానాల నాగయ్య, పోలాస రాజం, పోలాస మురళి, దొంతి రామాచారి, మద్దనపల్లి నారాయణ, మానాల శ్రీనివాస్, మానాల శ్రీనివాస్ రాజం, మానాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య, నాయకులు సిరిపురం రవీందర్, భారతీయ జనతా పార్టీ నాయకులు ముద్దం సత్యనారాయణ గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ముత్యంపేటలో తల్లిపాల వారోత్సవాలు

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ ఆగస్టు 06**

మండలంలోని ముత్యంపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈసందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఆమెటి శ్రీలత మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు రెండు గంటల లోపు ముర్రు పాలు పట్టడం వల్ల ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ తేలు నరేష్ చేతుల మీదుగా గర్భిణీలకు బాలింతలకు టి హెచ్ ఆర్ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేలు నరేష్, పంచాయతీ సెక్రెటరీ మురళి, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# తెలంగాణ సాధనకు జీవితాంతం అంకితమైన మహనీయుడు జయశంకర్: మంత్రి

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు వేగవంతం - ఇప్పటికే 700 మీటర్ల పనులు పూర్తి...

ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండ నుంచి బ్రాహ్మణ వెల్లంల వరకు సాగునీరు....

కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత సుమారు రూ.2,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం..

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నల్గొండ ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి, రాష్ట్ర సాధన అవసరంపై అవగాహన కల్పించిన వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం నల్గొండలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి, తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తిగా ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. నీళ్లు,నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపించారని తెలిపారు. శ్రీకాంత్ చారి వంటి అమరుల త్యాగాలు,కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి నాయకుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని,మరో 7 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వెల్లడించారు. త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ల ద్వారా మరింత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత సుమారు రూ. 2,000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని,అవి పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే 700 మీటర్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఆగస్టు 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి దేవరకొండ నుంచి బ్రాహ్మణ వెల్లంల వరకు సాగునీరు అందించి నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు నీరందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎంతటి కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్‌ను వినియోగించుకునేలా ఎస్ఎల్‌బీసీ రూపకల్పన చేశామని తెలిపారు.ఎస్ఎల్‌బీసీతో పాటు పాలమూరురంగారెడ్డి సహా రాష్ట్రంలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు




నిజమైన నివాళి అవుతుందని మంత్రి అన్నారు. ప్రపంచం ఉన్నంతకాలం ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గద్దర్ వర్ధంతి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన పాటలతో ప్రజల్లో చైతన్యం నింపారని, గ్రామగ్రామాన తిరుగుతూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు చేరవేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ,ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి!

- సుల్తానాబాద్‌లో బీఆర్ఎస్ ఘన నివాళి

**సుల్తానాబాద్ ఆగస్టు-06 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధననే జీవిత లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా చేసుకుని ఉద్యమించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో జయశంకర్ సార్ జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ దేనని పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, భూపాలపల్లి జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరును నామకరణం చేయడంతో పాటు, ప్రతి ఏడాది ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకోవడం ఆయన పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్ బోయిని రాజమల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, దయాకర్, క్యాదాసి చంద్రమౌళి, ములుగురి అంజయ్య, శీలం శంకర్, గుర్రాల శ్రీనివాస్, కోయడం అరుణ్, గుడిపాటి శ్రీనివాస్, కలవల ఓదేలు, ఫకీర్, బోయిన శ్రీనివాస్, వేయిగండ్ల నరేందర్, వడాల శేఖర్, సరేష్, పొన్నం సంపత్, కుమార్ బాబు, చొప్పరి కుమార్ తాత సదానందం, కనవేని సతీష్, ఉల్లంగుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు...



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- ఆల్ఫోర్స్ లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ ఆగస్టు-06 నేషనలిస్ట్ వాయిస్**

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా భావించే బోనాల పండుగను ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి కుటుంబం సుఖ సంతోషాలు, ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తారని తెలిపారు. గతంలో హైదరాబాదుకు పరిమితం అయిన బోనాల పండుగకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు రావడంతో ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో, అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్తారని, పోతరాజు నృత్యాలు, డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు, బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయనీ అన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ ఒకే వేదికపై తీసుకువచ్చే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ప్రతిఏటా బోనాలను నిర్వహించి విద్యార్థులను చైతన్య చైతన్య పరుస్తున్నామన్నారు. పోతరాజు, అమ్మవారి వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..




# ప్రజా వ్యతిరేక కేంద్ర బిజెపి ప్రభుత్వ మార్పు కోసం ప్రజలు సిద్ధం కావాలి

---సీతారామ ప్రాజెక్టు సాగు నీటిని ముందుగా అశ్వాపురం మండలానికి ఇవ్వాలి...

---ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాట రూపంలో ముందుకెళ్లేది సిపిఐ పార్టీనే...

---అశ్వాపురంలో సిపిఐ ప్రజా చైతన్య యాత్ర... ---సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష...

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 06, పినపాక ప్రతినిధి.**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయసమితి పిలుపుమేరకు కేంద్రంలో బిజెపి ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి దేశవ్యాప్తంగా జరుగుతున్న సిపిఐ ప్రజాచైతన్య ప్రచారయాత్ర ఈరోజు సాయంత్రం అశ్వాపురం మండల కేంద్రానికి చేరుకుంది.ఈ ప్రారంభసభ కు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష మాట్లాడుతూ మోడీని సాగనంపడానికి దేశ ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




# 3వ వార్డుకు ఊరట

----ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

----నీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

-----పైప్ మరమ్మతులు కొనసాగుతున్నాయి

----కౌన్సిలర్ కందునూరి సమత కుమార

**సుల్తానాబాద్ ఆగస్టు-06 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ పట్టణంలో మూడవ వార్డులోని ప్రధాన తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో గత నాలుగు రోజులుగా నల్లాహ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో వార్డు ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి, ప్రజలకు ఎలాంటి నీటి కొరత తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.వార్డులోని అన్ని ప్రాంతాలకు అవసరానికి అనుగుణంగా ట్యాంకర్లను పంపిస్తూ ప్రజలకు తాగునీటిని అందజేస్తున్నారు. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మెయిన్ పైప్‌లైన్ మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని, పనులు పూర్తికాగానే సాధారణ నల్లా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ, సమస్య ఏర్పడిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పైప్‌లైన్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేసి, సాధారణ నీటి సరఫరాను పునరుద్ధరించాలని వారు కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు..



# ప్రజలకు చేరువయ్యే సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి

దొంగతనం కేసుల ఛేదన, కన్విక్షన్ రేటు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.

సైబర్ నేరాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

రాజన్న జోన్- 3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్.

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల పనితీరుకు అభినందన.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 6**



రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన రాజన్న జోన్-3 డీఐజీ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ కార్యాలయ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, డిజిటల్ డేటా నిర్వహణ, సాంకేతిక వినియోగంపై ఆరా తీశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల పనితీరు పట్ల రాజన్న జోన్-3 డీఐజీ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ,శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సైబర్ నేరాల నివారణ, పెండింగ్ కేసుల పురోగతి, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై సమగ్రంగా సమీక్షించారు.ముందుగా జిల్లా ఎస్పీ డీఐజీ కి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా జిల్లా భౌగోళిక స్వరూపం, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. ఈసందర్భంగా డిఐజి మాట్లాడుతూ...ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక, జవాబుదారీతనం కలిగిన సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని, ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనతో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిఐజి అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.జిల్లాలో నమోదవుతున్న దొంగతనం కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. నమోదైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే శాతాన్ని మరింత పెంచేలా పటిష్ఠమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో కన్విక్షన్ రేటు మెరుగ్గా ఉండటం అభినందనీయమని పేర్కొంటూ, అందుకు కృషి చేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు.కోర్టు మానిటరింగ్ బృందం ప్రతి కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, విచారణ సమయంలో సాక్షులు తప్పనిసరిగా కోర్టుకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో అధికంగా నమోదవుతున్న సైబర్ నేరాలను విశ్లేషించి, వాటిపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటును విస్తృతంగా ప్రోత్సహించాలని, ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్‌లు మరియు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి కనీసం 5 నుంచి 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వాహనాల తనిఖీల సమయంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై వాహనదారులకు అవగాహన కల్పించి, వాటిని వెంటనే చెల్లించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి తన పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల పూర్తి వివరాలపై అవగాహన కలిగి ఉండాలని, పెట్రోలింగ్ సమయంలో రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తప్పనిసరిగా తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. అలాగే నమోదయ్యే ప్రతి కేసును సీసీటీఎన్ఎస్ (జజుచీూ)లో నిర్దేశిత సమయంలోనే నమోదు చేసి అప్లోడ్ చేయాలని సూచించారు.జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఉక్కుపాదం మోపాలని, గంజాయి సేవించే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైతే వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించి సన్మార్గంలో నడిపించే చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛందంగా గంజాయి వినియోగాన్ని మానేసి డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందేందుకు ముందుకు వచ్చే వారిపై నమోదైన కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డీఐజీ ఆదేశించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అధికారులు, సిబ్బంది వినియోగార్థం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను డిఐజి సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈసమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐలు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ లో అన్నప్రాసన కార్యక్రమం

**సుల్తానాబాద్ ఆగస్టు-06 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్, వీరగోని రమేష్ గౌడ్, ఉపసర్పంచ్, బి నవీన్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన నిర్వహించగా, తల్లిదండ్రులు తల్లులు తమ చిన్నారులకు అన్నప్రాసన చేయించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వర్ణలత, మాధవి, రమాదేవి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సరైన సమయంలో అన్నప్రాసన చేయడం వల్ల పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తల్లులకు అవగాహన కల్పించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సర్పంచ్, ఉపసర్పంచ్, అంగన్వాడీ సిబ్బందిని గ్రామస్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సీఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# గ్రామస్తులు మాదక ద్రవ్యాల ప్రభావం లేకుండా చూడాలి

-హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి.

**పెబ్బేరు ఆగస్టు06 నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులపై మాదక ద్రవ్యాల ప్రభావం లేకుండా గ్రామస్తులు చూడాలని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రామస్థులకు రహదారి భద్రత, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై కూడా చైతన్యం కల్పించారు. యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి బాలస్వామి, ఏపిఎం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం, దారపోగు వెంకటేష్, బెరికి లక్ష్మయ్య, పెద్దింటి సంజీవులు,ఆస్కని భగవంతు, దేవర్ల బుచ్చన్న పోలీస్ సిబ్బంది ప్రదీప్ కుమార్, ఆంజనేయులు కురుమయ్య, మరియు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నెల్లిపాక సొసైటీ చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలి

-కొల్లగొట్టిన సొమ్మును వెంటనే రికవరీ చేయాలి...

-స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి...

-అధికారులపై ఒత్తిడి తెస్తున్న అధికార పార్టీ...

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్...

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 06, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం.నెల్లిపాక సహకార పరపతి సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ని చైర్మన్ పదవి నుంచి తొలగించాలని, కొల్లగొట్టిన రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని, ఈ విషయంపై స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2021-2022 లో జరిగిన ఆడిట్ సందర్భంగా సంఘం లోని సుమారు 20 లక్షల రూపాయలు సంఘ చైర్మెన్,కార్యదర్శి జమా ఖర్చులు చూపలేదని,మరి ఆ రైతుల సొమ్ము ఎవరి జేబులో ఉందని,4 సంవత్సరముల సుదీర్ఘ విచారణ అనంతరం అధికారులు సర్ చార్జీ నోటీసులు జారీ చేశారని,తక్షణమే ఆ సొమ్మును అధికారులు తెలియచేసినట్టు 18 శాతం వడ్డీ తో సహా రికవరీ చేయాలన్నారు.రైతుల సొమ్ము కాజేసిన సంఘ చైర్మెన్ ను వెంటనే విధులనుండి తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఒక్క సంవత్సరం లోనే 20 లక్షల రైతుల సొమ్మును కాజేస్తే మిగిలిన ఆరు సంవత్సరాలు ఎంత కొల్లగొట్టారో అని అనుమానం వ్యక్తం చేశారు.కొల్లగొట్టటమే కాకుండా అధికారులను విచారణ జరపకుండా అడుగడునా అడ్డుకుంటూ,అధికార పార్టీ మంత్రులతో,స్థానిక శాసనసభ్యులతో అధికారులపై విచారణ జరగకుండా ఒత్తిడి తీసుకు వచ్చాడని,ఎట్టకేలకు అధికారులు ఈ సమస్యను చేధించి సర్ చార్జీ నోటీసులు జారీ చేశారని అన్నారు.రైతుల సొమ్మును లెక్క చూపకుండా తన స్వప్రయోజనాలకు వాడుకున్న ఛైర్మెన్ ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని,నైతికంగా తానే వైదొలగాలన్నారు.2022 నుండి ఈ రోజు వరకు అధికారులు సంఘం లోని జమా ఖర్చులపై రీ ఆడిట్ నిర్వహిస్తే ఇంకా చాలా విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. సర్ చార్జీ నోటీసులు తీసుకోకుండా చైర్మెన్ స్థానిక శాసన సభ్యుల తో నోటీసులు జారీ చేసిన అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నాడని,మా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు.ఇది రైతుల సొమ్ము అని,బాధ్యాయుతమైన పదవిలో ఉండి రైతుల సొమ్ము పై రాబందు లా వాలి పైగా మేకపోతు గాంభీర్యాలకు




పోవద్దని,రైతులపై చిత్తశుద్ధి ఉంటే,దమ్ము,ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేసి, వడ్డీ తో సహా రైతుల సొమ్మును సంఘంలో జమ చేసి తాను నిర్దోషినని విచారణ జరిపించుకోవాలని చైర్మెన్ కు సవాల్ విసిరారు.కార్యాలయ సిబ్బందికి ఒక న్యాయం, చైర్మెన్ కు ఒక న్యాయం ఉండదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, రికవరీ సొమ్ము జమ చేయాలని,అధికారులు దీనికి బాధ్యత వహించాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుల కృష్ణార్జునరావు,ఈదర సత్యనారాయణ,కంచుగట్ల వీరభద్రం,వెన్న అశోక్ కుమార్, నక్కనబోయిన పాపారావు,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చుంచు రామ్మూర్తి,కంసాని సత్యనారాయణ,శివారపు డాక్టర్ బాబు,తదితర నాయకులు పాల్గొన్నారు...

# నీలి నాలుక... నివారణే మందు.

- రంగాపురం ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్.

**పెబ్బేరు ఆగస్టు06 నేషనలిస్ట్ వాయిస్**

ప్రస్తుత సీజన్లో గొర్రెల్లో సోకే నీలి నాలుక వ్యాధి (బ్లూటంగ్) వల్ల కాపర్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణనష్టం నుంచి కాపాడుకోవచ్చని పెబ్బేరు మండలం రంగాపురం ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ సూచించారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో గొర్రెలు, మేకలకు బ్లూ టంగ్ వ్యాక్సినేషన్ చేసి మాట్లాడారు. పారుడు వ్యాధి ఓ వైరస్ వల్ల వస్తుందని, ఈ వ్యాధి రావడంతో జీవాల్లో జీర్ణ, శ్వాస, నాడీ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. వంద శాతం సబ్సిడీతో రైతులకు ఉచితంగా ఈ టీకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దాది శేఖర్, ఉపాధ్యక్షులు ఆటో బీచుపల్లి, వార్డు సభ్యులు రవీందర్ సాగర్, దాది మన్యం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి, ఎస్సీ సెల్ మండల నాయకులు దారపోగు వెంకటేష్, చిన్న కిష్టన్న, పింజరి సర్వర్, మండ్ల నరేష్, పెండెం రాముడు, బొంగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# CEIR పోర్టల్‌తో పోయిన మొబైల్‌ను గుర్తించి బాధితుడికి అందజేసిన కేశవపట్నం పోలీసులు

**శంకరపట్నం, ఆగస్టు 6 (నేషనలిస్ట్ వాయిస్) :**

కరీంనగర్ జిల్లా కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొలంగూరు గ్రామానికి చెందిన గాజుల శాంసన్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్సై కే. శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు కేసును నమోదు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ విధానాలు, కేంద్ర ప్రభుత్వ జజు×= (జవత్‌త్ఝశ్రీ జునబఱజూఎవత్ ×ఫవత్‌ఱఎ =వస్త్రఱర్‌వతీ) పోర్టల్ సహాయంతో మొబైల్ ఫోన్ ఆచూకీ కోసం ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా ట్రేస్ చేసి, దానిని వినియోగిస్తున్న వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అన్ని ధృవీకరణ ప్రక్రియలు పూర్తి చేసి, పోగొట్టుకున్న మొబైల్‌ను అసలు యజమాని గాజుల శాంసన్‌కు అప్పగించారు. తన పోయిన మొబైల్ తిరిగి లభించడంతో బాధితుడు కేశవపట్నం పోలీసుల తక్షణ స్పందన, సాంకేతిక నైపుణ్యాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేశవపట్నం ఎస్సై కే. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జజు×= పోర్టల్ ద్వారా కూడా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదు ఎంత త్వరగా నమోదు చేస్తే, మొబైల్‌ను గుర్తించి తిరిగి అప్పగించే అవకాశాలు అంతగా పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రజల ఆస్తుల రక్షణకు తెలంగాణ పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అప్పగించే ప్రక్రియను మరింత వేగవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు అపరిచితుల నుంచి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే ముందు వాటి వివరాలను తప్పనిసరిగా




ధృవీకరించుకోవాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కే. శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వంకాయగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గ్రామ శాఖ అధ్యక్షుడిగా రౌతు కొమురయ్య.. నూతన కమిటీకి బాధ్యతలు

**శంకరపట్నం, ఆగస్టు 6 (నేషనలిస్ట్ వాయిస్) :**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో పార్టీ సంస్థాగత బలోపేతానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీల ఏర్పాటు కొనసాగుతోంది. ఈ క్రమంలో వంకాయగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా రౌతు కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా గుర్రం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం శ్యాం కుమార్, కార్యదర్శిగా కోరుట్ల కుమారస్వామి, కోశాధికారిగా గుర్రం లింగమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకొని బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

శంకరపట్నంలో ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి సమీక్ష.. సర్పంచ్‌లకు దిశానిర్దేశం

**శంకరపట్నం, ఆగస్టు 6 (నేషనలిస్ట్ వాయిస్) :**




మండలంలోని గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అధికారులకు, సర్పంచ్‌లకు సూచించారు. శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆమె అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, పచ్చదనం పెంపు, గ్రామ మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని సమీక్షించి, ఎక్కడైనా జాప్యం చోటుచేసుకుంటే వెంటనే చర్యలు తీసుకుని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను ముందస్తుగా గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ఆరోగ్య సేవలు, వ్యవసాయానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు, మొక్కల సంరక్షణ, గ్రామ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆమె స్పష్టం చేశారు.సమావేశంలో ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి వెంకటేశ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం గ్రామాభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి అధికారులకు ఆదేశించారు.

# మాజీ సర్పంచ్ పెద్దగాని సోమన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు

**తొర్రూరు ఆగస్టు 06(నేషనలిస్ట్ వాయిస్ )**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రూరు మాజీ సర్పంచ్ పెద్దగాని సోమయ్య తల్లి, ఆరో వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి అత్తమ్మగురువారం,మరణించిన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి ,హుటాహుటినవారి, నివాసానికి, చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి పార్థివ దేహానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పెద్దగాని సోమన్న కళావతి మరియు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్నిదేవుడు, ప్రసాదించాలని ఆకాంక్షించారు.మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని మృతురాలికి,నివాళులర్పించారు.



# పీఆర్సీ వెంటనేప్రకటించాలి డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్

**పెన్ పహాడ్ ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్**

పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో పాఠశాలలో డిటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లో పీఆర్సి ప్రకటిస్తామని చెప్పి ఇప్పటివరకు దాని ఊసెత్తుక పోవడం శోచనీయమని అన్నారు. ఉద్యోగులు పెన్షనర్ల బకాయలు అన్ని క్లియర్ చేయాలి కోరారు. న్యాయమైన డిమాండ్ల కోసం గతంలో సమ్మె చేసిన కేజీబీవీ టీచర్ల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి అని అన్నారు. గురుకుల మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ టీచర్లు పని ఒత్తిడితో అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వారికి కూడా 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, నగదు రహిత వైద్యం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. 40 శాతం ఫిట్ మెంట్ తో పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొల్లెద్దు నరేందర్, గంటపంగు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ. గణిత, జిల్లా నాయకులు జి.ఆనంద భాస్కర్, చర్లపల్లి వెంకటయ్య మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నాగులపహాడ్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**పెన్‌పహాడ్ ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్:**

నాగులపహడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వీయ పరిపాలన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మూర్తి, తెలంగాణ ఉద్యమకారుడు సంకరమద్ది మధుసూదన్ రెడ్డి, నంద్యాల వెంకట్ రెడ్డి, అనంతుల శ్రావణ్, పూల జానయ్య గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.



# పేదలందరికీ ప్రభుత్వం మెరుగైన వైద్యం అందుబాటులో ఉంచాలి

**పెన్ పహాడ్ ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్ :**



ఈనెల 10న జరిగే జైలు బరో కార్యక్రమం పిలుపులో భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డాక్టర్ రాజేష్ తో హాస్పిటల్లో ఉన్న సమస్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు అదేవిధంగా ఆరోగ్య కేంద్రాల్లో అన్ని టెస్టులకు సంబంధించిన ఈసీ ఎక్సే సంబంధించినటువంటి సదుపాయాలు కల్పించాలని పేద ప్రజలకు ప్రభుత్వం మెరుగైన వైద్యం పాటు మందులు అందుబాటులో ఉంచి ప్రజలను ఆదుకోవాలని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్ నర్స్ ఇతర పోస్టులను వెంటనే భర్తీ చేసి 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటు తేవాలని ప్రైవేట్ హాస్పటల్ దోపిడిని అరికట్టాలని సీజన్ వ్యాధి డెంగు మలేరియా వంటి రోగాలు రాకుండా దృష్టిలో పెట్టుకొని మండలంలో అన్ని గ్రామాలు వైద్య క్యాంపులు నిర్వహించి విశ్వ జ్వరాలు రాకుండా ప్రజలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు .తదితరులు పాల్గొన్నారు

# మానవతకు మహాకవి ప్రజాస్వామ్యానికి మార్గదర్శి - రవీంద్రనాథ్ ఠాగూర్



రవీంద్రనాథ్ ఠాగూర్‌ను చాలామంది కేవలం గీతాంజలి రచయితగా, నోబెల్ బహుమతి గ్రహీతగా లేదా “జనగణమన“ రచయితగా మాత్రమే గుర్తుంచుకుంటారు. ఠాగూర్ ఒక కవి కాదు. ఆయన ఒక నాగరికత విమర్శకుడు. అధికారాన్ని ప్రశ్నించిన మేధావి. మత విద్వేషాన్ని తిరస్కరించిన మానవతావాది. విద్యను విముక్తి సాధనంగా చూసిన విద్యావేత్త. కళను ప్రజల ఆత్మతో ముడిపెట్టిన సృష్టికర్త. ఠాగూర్‌ను అర్థం చేసుకోవడం అంటే ఆయనను మార్క్సిస్టుగా చిత్రించడం, విమర్శలకు అతీతమైన మహర్షిగా పూజించడం కాదు. ప్రజాస్వామ్య, లౌకిక, మానవీయ విలువలను సమర్థించిన ఆయన చారిత్రక పాత్రను గుర్తిస్తూనే, వర్గ సంబంధాలు, దోపిడీ, సామాజిక మార్పు గురించి ఆయన ఆలోచనల పరిమితులను కూడా విమర్శనాత్మకంగా పరిశీలించడం అవసరం.భారతదేశం నేడు ఒక కీలక మలుపులో నిలిచింది. మతతత్వం రాజకీయ అధికారానికి ఆయుధంగా మారుతోంది. విద్యా సంస్థల స్వయం ప్రతిపత్తి క్షీణిస్తోంది. చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు పెరుగుతున్నాయి. ఇలాంటి కాలంలో ఠాగూర్‌ను చదవడం అంటే గతాన్ని స్మరించడం కాదు. వర్తమానాన్ని అర్థం చేసుకోవడం.1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ మారణకాండ తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం తనకు ఇచ్చిన “నైట్“ బిరుదును ఠాగూర్ తిరస్కరించారు. ఆ చర్యకు రాజకీయంగానూ, నైతికంగానూ అపారమైన ప్రాధాన్యం ఉంది. ప్రజల రక్తంపై నిలిచిన అధికారపు గౌరవాన్ని ఆయన నిరాకరించారు. ఒక మేధావి అధికారానికి కాకుండా ప్రజల న్యాయపక్షాన నిలవాలని ఆయన చూపించారు.

అయితే ఠాగూర్ ప్రత్యేకత కేవలం సామ్రాజ్యవాద వ్యతిరేకతలో మాత్రమే లేదు. ఆయన అంధ జాతీయవాదాన్ని కూడా ప్రశ్నించారు. దేశభక్తి మనిషి పట్ల ప్రేమను మించిపోతే అది ప్రమాదకరమని హెచ్చరించారు. యూరప్‌లో పెరుగుతున్న ఫాసిస్టు ధోరణులను గమనిస్తూ, జాతి అహంకారం మానవ నాగరికతను నాశనం చేస్తుందని ఆయన ముందుగానే గుర్తించారు. రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభానికి ముందే చేసిన ఈ హెచ్చరిక నేటి ప్రపంచ రాజకీయాల్లో మరింత స్పష్టంగా ప్రతిధ్వనిస్తోంది. ఫాసిజం కేవలం ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చే రాజకీయ శక్తి కాదు. అది ప్రజలను మతం, జాతి, భాష పేరుతో విభజించి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలమైన నియంతృత్వాన్ని నిర్మించే ప్రక్రియ. ఠాగూర్ ఈ ప్రమాదాన్ని తన కాలంలోనే గుర్తించాడు. అందుకే ఆయన రచనలు నేటికీ సమకాలీనంగా ఉన్నాయి.సమాజంలోని అసమానతలకు మూలం కేవలం నైతిక పతనమేనా? లేక ఉత్పత్తి సంబంధాలు, ఆర్థిక దోపిడీ, వర్గాధిపత్యమా? ఠాగూర్ ప్రధానంగా నైతిక, సాంస్కృతిక పునరుజ్జీవనంపై దృష్టి పెట్టగా, మార్క్సిజం సమాజ మార్పుకు వర్గపోరాటం, ఆర్థిక నిర్మాణ మార్పు అనివార్యమని ప్రతిపాదిస్తుంది. ఈ తేడాను అర్థం చేసుకోవడం ద్వారా ఠాగూర్‌ను మరింత లోతుగా చదవగలం.అయినప్పటికీ ప్రజాస్వామ్యాన్ని, మానవ గౌరవాన్ని, సాంస్కృతిక స్వేచ్ఛను కాపాడే అన్ని శక్తులు నేడు కలిసిరావాల్సిన అవసరం ఉంది. అలాంటి ప్రజాస్వామ్య కూటమికి ఠాగూర్ మానవతావాదం ఒక విలువైన నైతిక ఆధారం. అదే సమయంలో సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం పోరాడే కార్మిక, రైతు, విద్యార్థి, మహిళా ఉద్యమాల శక్తి దానికి జీవం పోస్తుంది. ఈ అర్థంలో ఠాగూర్ వర్తమానానికి అవసరమైన సంభాషణ. భవిష్యత్తు కోసం మనం మళ్లీ మళ్లీ చదవాల్సిన ఆలోచన.

గాంధీని “మహాత్మా“ అని మొదటగా సంబోధించిన వారిలో ఠాగూర్ ఒకరు. మరోవైపు గాంధీ ఠాగూర్‌ను “గురుదేవ్“ అని పిలిచేవారు. ఈ పరస్పర గౌరవం మధ్యనే వారి భావజాల చర్చలు సాగాయి. స్వదేశీ ఉద్యమాన్ని ఇద్దరూ సమర్థించినప్పటికీ, దాని స్వరూపంపై వారి అవగాహన భిన్నంగా ఉండేది. గాంధీ స్వదేశీని గ్రామీణ స్వావలంబన, ఖాదీ, చరఖా, స్వయం సమృద్ధి వంటి అంశాలతో ముడిపెట్టాడు. ఠాగూర్ కూడా స్వదేశీ పరిశ్రమలను సమర్థించాడు. అయితే, స్వదేశీ పేరుతో ప్రపంచాన్ని తిరస్కరించడం, విదేశీ సంస్కృతులను ద్వేషించడం, జాతీయతను సంకుచితంగా నిర్వచించడం ఆయనకు ఆమోదయోగ్యం కాదు. భారతదేశం ప్రపంచానికి తెరిచి ఉండాలని, వివిధ సంస్కృతుల మధ్య పరస్పర మార్పిడి నాగరికతను సంపన్నం చేస్తుందని ఆయన విశ్వసించాడు.

ఈ సందర్భంలో జాతీయవాదంపై ఠాగూర్ చేసిన విమర్శలను ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలి. ఆయన రచించిన “చీఫ్‌ఱశీఅఖశ్రీఱంఎ“ ఉపన్యాసాల్లో ఆధునిక జాతీయరాజ్యం పెట్టుబడిదారీ విస్తరణతో ముడిపడి ఉందని, అధికారం మరియు మార్కెట్ కలయిక మానవ విలువలను దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించాడు. యూరప్‌లో పెరుగుతున్న సైనికవాదం, సామ్రాజ్యవాదం, జాత్యహంకారాన్ని ఆయన తీవ్రంగా విమర్శించాడు.నేటి పరిస్థితుల్లో ఈ హెచ్చరిక మరింత ప్రాసంగికంగా కనిపిస్తుంది. మతాన్ని జాతీయతతో సమానంగా చూపించే రాజకీయాలు, విభిన్నాభిప్రాయాలను దేశద్రోహంగా ముద్రించే ధోరణులు, చరిత్రను ఏకరేఖీయ కథనంగా మార్చే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయి. లిబరేషన్ దృక్పథంలో ప్రజాస్వామ్య భారతదేశం అంటే బహుళత్వం, లౌకికత, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం. ఠాగూర్ మానవతావాదం ఈ విలువలకు బలాన్నిస్తుంది. అయితే ఠాగూర్‌ను మార్క్సిస్టుగా చిత్రించడం చారిత్రకంగా సరైంది కాదు. ఆయన మార్క్స్ రచనలను చదివినా, వర్గపోరాట సిద్ధాంతాన్ని తన రాజకీయ దృక్పథంగా స్వీకరించలేదు. సమాజంలోని అన్యాయాన్ని ఆయన తీవ్రంగా విమర్శించాడు. జమీందారీ దోపిడీ, పేదరికం, అజ్ఞానం, సామాజిక అసమానతలపై ఆయన రచనలు గాఢమైన స్పందనను వ్యక్తం చేస్తాయి. కానీ పరిష్కారంగా ఆయన ప్రధానంగా నైతిక సంస్కరణ, విద్య, గ్రామీణ పునర్నిర్మాణం, మానవ చైతన్య వికాసాన్ని ప్రతిపాదించాడు. ఠాగూర్ రచనల్లో ప్రజల జీవితం పట్ల ఉన్న గాఢమైన సానుభూతి, మనిషి గౌరవంపై ఉన్న నిబద్ధత, మత ఛాందసవాదంపై ఉన్న విమర్శ మార్క్సిస్టు ఉద్యమాలకు సంభాషణకు అవకాశం కల్పిస్తాయి. విభేదాలున్నా, ప్రజాస్వామ్య విలువలను రక్షించే ఉమ్మడి నేల ఇక్కడ కనిపిస్తుంది.విద్యా రంగంలో ఠాగూర్ చేసిన ప్రయోగం శాంతినికేతన్. అది కేవలం ఒక విద్యాసంస్థ కాదు. విద్యను విముక్తి ప్రక్రియగా మలచాలన్న ప్రయత్నం. ప్రకృతి ఒడిలో బోధన, కళలుసాహిత్యంసంగీతానికి సమాన ప్రాధాన్యం, ప్రశ్నించే స్వభావం, అంతర్జాతీయ దృష్టి, భాషాసాంస్కృతిక వైవిధ్యానికి గౌరవం. ఇవన్నీ శాంతినికేతన్ విద్యా తత్వానికి మూలాధారాలు. నేటి భారతంలో విద్యను పరీక్షలు, ఉద్యోగాలు, మార్కెట్ అవసరాలకు మాత్రమే పరిమితం చేసే ధోరణి బలపడుతోంది. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి, విద్యార్థి సంఘాల హక్కులు, విమర్శనాత్మక ఆలోచనపై ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో శాంతినికేతన్ ఆలోచన మరోసారి గుర్తుకు వస్తుంది. విద్య అంటే విధేయులను తయారు చేయడం కాదు. స్వేచ్ఛగా ఆలోచించే పౌరులను తీర్చిదిద్దడం.ప్రజాస్వామ్య సమాజానికి అవసరమైన విద్య అనేది ప్రశ్నించే విద్య, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విద్య, కులమతలింగ వివక్షను సవాలు చేసే విద్య, రాజ్యాంగ విలువలను బలపరిచే విద్య కావాలి. ఠాగూర్ విద్యా తత్వం ఈ లక్ష్యాలకు నైతిక స్ఫూర్తిని అందిస్తుంది. అదే సమయంలో విద్య అందరికీ హక్కుగా ఉండాలంటే ప్రభుత్వ పెట్టుబడి, సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం కూడా అవసరమని మార్క్సిస్టు విశ్లేషణ స్పష్టం చేస్తుంది. అందువల్ల ఠాగూర్‌ను అర్థం చేసుకోవడం అంటే ఆయనతో ఏకీభవించడం మాత్రమే కాదు. ఆయనతో సంభాషించడం కూడా. ఆ సంభాషణలోనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడే అవకాశాలు దాగి ఉన్నాయి.రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలోచనలను నేటి భారతదేశ సందర్భంలో చదివితే, ఆయన రచనలు కేవలం సాహిత్యం కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే నైతిక పత్రాలుగా కనిపిస్తాయి. జాతీయత, మతం, విద్య, సంస్కృతి, మానవ స్వేచ్ఛ గురించి ఆయన లేవనెత్తిన ప్రశ్నలు ఇరవై ఒకటో శతాబ్దపు భారతదేశానికీ వర్తిస్తాయి. ఠాగూర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒకే రాజకీయ ప్రవాహానికి చెందినవారు కాదు. వారి రచనల కేంద్రబిందువులు కూడా వేరు. అంబేద్కర్ భారత సమాజంలోని కులవ్యవస్థను ప్రజాస్వామ్యానికి అతిపెద్ద శత్రువుగా గుర్తించి, దాని నిర్మూలనను సామాజిక విముక్తికి పునాదిగా ప్రతిపాదించారు. రాజ్యాంగం, చట్టబద్ధ హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక సమానత్వం. ఇవి ఆయన పోరాటానికి కేంద్రాంశాలు.ఠాగూర్ ప్రధానంగా మనిషి ఆత్మస్వేచ్ఛ, సాంస్కృతిక వికాసం, నైతిక పునరుజ్జీవనాన్ని నొక్కిచెప్పారు. ఆయన కులవ్యవస్థను విమర్శించినప్పటికీ, అంబేద్కర్‌లా కుల నిర్మూలనకు సమగ్ర రాజకీయ కార్యాచరణను రూపొందించలేదు. ఇదే వారి మధ్య ఉన్న ప్రధాన తేడా. ప్రజాస్వామ్య భారతదేశ నిర్మాణానికి అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ దృష్టి, ఠాగూర్ అందించిన మానవతా దృష్టి రెండూ విలువైనవే. అయితే కులాధిపత్యం, వర్గదోపిడీ వంటి నిర్మాణాత్మక అసమానతలను అధిగమించాలంటే కేవలం నైతిక విజ్ఞప్తులు సరిపోవు. ప్రజా ఉద్యమాలు, రాజకీయ మార్పులు, చట్టపరమైన హామీలు, ఆర్థిక పునర్విభజన అవసరమని మార్క్సిస్టు విశ్లేషణ నొక్కి చెబుతుంది. ఠాగూర్ తన జీవిత చరమాంకంలో ప్రపంచ రాజకీయాలను తీవ్ర ఆందోళనతో గమనించారు. యూరప్‌లో ఫాసిజం ఎదుగుదల, హిట్లర్ నాయకత్వంలోని నాజీ జర్మనీ, ముస్సోలినీ పాలనలోని ఇటలీ, సైనిక జాతీయవాదం ఇవి మానవ నాగరికతను ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆయన హెచ్చరించారు. అధికారాన్ని దేవత్వంగా మార్చే రాజకీయాలు చివరికి మనిషి స్వేచ్ఛను నాశనం చేస్తాయని ఆయన విశ్వసించారు. ఈ హెచ్చరిక నేటి ప్రపంచంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. మతాన్ని రాజకీయ అధికారానికి పునాదిగా మలచడం, చరిత్రను ఏకపక్షంగా తిరగరాయడం, విభిన్నాభిప్రాయాలను అణచివేయడం, విశ్వవిద్యాలయాలను నియంత్రించడం, మీడియాపై ఒత్తిడి, పౌరహక్కులను పరిమితం చేయడం.. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన సవాళ్లుగా నిలుస్తున్నాయి.

లిబరేషన్ రాజకీయాలు ఫాసిజాన్ని కేవలం ఒక నియంత వ్యక్తి పాలనగా చూడవు. అది కార్పొరేట్ మూలధనం, మతోన్మాదం, రాష్ట్ర అణచివేత, ప్రజాస్వామ్య సంస్థల బలహీనత. ఈ అంశాల కలయికతో రూపుదిద్దుకునే రాజకీయ ప్రక్రియగా విశ్లేషిస్తాయి. ఈ నేపథ్యంలో ఠాగూర్ చేసిన మానవతా హెచ్చరికలు, మార్క్సిస్టు విశ్లేషణ చూపించే వర్గపరమైన అవగాహన పరస్పర విరోధాలు కాకుండా, ప్రజాస్వామ్య రక్షణలో ఒకదానిని మరొకటి పూరించగల అంశాలుగా చూడవచ్చు. ప్రజాస్వామ్యానికి సంస్కృతి కూడా ఒక యుద్ధభూమే. కవులు, రచయితలు, కళాకారులు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు స్వేచ్ఛగా ఆలోచించే వాతావరణం లేకపోతే ప్రజాస్వామ్యం క్రమంగా శూన్యంగా మారుతుంది. ఠాగూర్ జీవితమంతా కళను అధికారానికి సేవకురాలిగా కాకుండా, మానవ విముక్తికి సాధనంగా మలచాలనే ప్రయత్నమే. లిబరేషన్ దృక్పథం ఇక్కడే ఆగదు. ఠాగూర్ మానవతావాదాన్ని గౌరవిస్తూనే, ప్రజాస్వామ్యం కేవలం నైతిక విలువలతో నిలవదని గుర్తుచేస్తుంది. ప్రజాస్వామ్యానికి సామాజిక న్యాయం కావాలి. సామాజిక న్యాయానికి కుల నిర్మూలన కావాలి. కుల నిర్మూలనతో పాటు వర్గదోపిడీ అంతం కావాలి. విద్య అందరికీ హక్కు కావాలి. భూమి, ఉపాధి, గౌరవప్రదమైన జీవనం ప్రతి మనిషికి అందాలి. ఈ లక్ష్యాల కోసం కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు కలసి నిర్మించే ప్రజాస్వామ్య ఉద్యమాలే భారత భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలోచనలు మనకు మానవతా దిశను చూపుతాయి. అంబేద్కర్ సామాజిక న్యాయ మార్గాన్ని చూపుతారు. మార్క్స్ సమాజంలోని దోపిడీ నిర్మాణాన్ని విశ్లేషించే శాస్త్రీయ సాధనాన్ని అందిస్తాడు. ఈ మూడింటి మధ్య సృజనాత్మక సంభాషణను నిర్మించడం అదే నేటి ప్రజాస్వామ్య, లౌకిక, సమానత్వ భారత నిర్మాణానికి అత్యంత అవసరమైన చారిత్రక బాధ్యత. రవీంద్రనాథ్ ఠాగూర్ దృష్టి దేశ సరిహద్దులను దాటి మొత్తం మానవాళి వైపు విస్తరించింది. అందుకే ఆయనను “విశ్వకవి“ అని పిలుస్తారు. అయితే ఆ బిరుదు ఆయన సాహిత్య ప్రతిభకు మాత్రమే కాదు. ప్రపంచాన్ని ఒకే మానవ కుటుంబంగా చూడాలనే ఆయన విశ్వమానవతా దృష్టికి కూడా ప్రతీక.1930లో జర్మనీలో శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌తో ఠాగూర్ జరిపిన సంభాషణలు ఆధునిక మేధో చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా నిలిచాయి. శాస్త్రం, సత్యం, మానవ చైతన్యం, నాగరికత వంటి అంశాలపై ఇద్దరూ చర్చించారు. ఆ సంభాషణలు ఒక విషయం స్పష్టంచేశాయి. జ్ఞానం అనేది కేవలం ప్రయోగశాలల్లోనే కాదు. కళ, సాహిత్యం, తత్వశాస్త్రం, ప్రజల అనుభవాల్లో కూడా వికసిస్తుంది. శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక కల్పన పరస్పర విరుద్ధాలు కావు; అవి ఒకదానిని మరొకటి సమృద్ధి పరుస్తాయి.ఈ భావన నేటి భారతదేశానికి కూడా అవసరం. శాస్త్రాన్ని మూఢనమ్మకాలతో భర్తీ చేయాలని, చరిత్రను రాజకీయ అవసరాలకు అనుగుణంగా మార్చాలని, విద్యను విమర్శనాత్మక ఆలోచనకు బదులుగా విధేయతకు పరిమితం చేయాలని ప్రయత్నించే ధోరణులు ప్రజాస్వామ్య సమాజానికి ముప్పు. ఠాగూర్ విద్యా తత్వం ఈ ధోరణులకు పూర్తి విరుద్ధం. విద్య అనేది మనిషిని ప్రశ్నించే వ్యక్తిగా, సృజనాత్మక పౌరుడిగా, ప్రపంచ పౌరుడిగా తీర్చిదిద్దాలని ఆయన నమ్మాడు. భారత రాజ్యాంగం ప్రకటించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను పరిశీలించినప్పుడు, ఠాగూర్ మానవతావాదంతో వాటికి లోతైన అనుసంధానం కనిపిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని కేవలం ఎన్నికల వ్యవస్థగా కాకుండా, ప్రజల ఆర్థికసామాజికసాంస్కృతిక హక్కుల విస్తరణగా నిర్వచిస్తాయి. మతతత్వం, కార్పొరేట్ దోపిడీ, కుల ఆధిపత్యం, పితృస్వామ్యం.. ఈ నాలుగు శక్తుల కలయిక భారత ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ప్రమాదమని విశ్లేషిస్తాయి. వాటిని ఎదుర్కోవడానికి విస్తృత ప్రజాస్వామ్య ఐక్యత, వర్గపోరాటం, కుల నిర్మూలన, రాజ్యాంగ పరిరక్షణ, ఇవన్నీ పరస్పర పూరక లక్ష్యాలుగా ముందుకు సాగాలి. ఈ నేపథ్యంలో ఠాగూర్ వారసత్వాన్ని స్మరించడం అంటే ఆయనను చరిత్రలో బంధించడం కాదు. వర్తమాన పోరాటాల్లో భాగస్వామిని చేయడం. ఆయన కవిత్వంలోని మానవత, అంబేద్కర్ సామాజిక న్యాయ దృష్టి, భగత్‌సింగ్ విప్లవ ప్రజాస్వామ్యం, మార్క్స్ వర్గ విశ్లేషణ ఈ ప్రవాహాలన్నీ కలిసి మరింత సమానత్వభరితమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడగలవు. రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు అర్పించగల అత్యుత్తమ నివాళి విగ్రహాల వద్ద పూలు ఉంచడం కాదు. భయం లేని సమాజం కోసం పోరాడడం. మతతత్వాన్ని తిరస్కరించడం. విద్యా స్వేచ్ఛను కాపాడడం. కళాసాహిత్య స్వాతంత్ర్యాన్ని రక్షించడం. రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడం. కార్మికులు, రైతులు, మహిళలు, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు, యువత అందరి హక్కుల కోసం నిలబడడం. అదే ఠాగూర్‌కు నిజమైన నివాళి. అదే ప్రజాస్వామ్య భారతానికి నిజమైన దారి. మానవ విముక్తి వైపు సాహిత్యం, సంస్కృతి, ప్రజా ఉద్యమాలు కలిసి నడిచే మార్గం.

# ఘర్ ఘర్ తిరంగా యాత్రను జయప్రదం చేయండి బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్...**



ఘర్ ఘర్ తిరంగా యాత్ర ను బిజెపి నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. భైంసా పట్టణంలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో తిరంగా యాత్రపై బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవం కంటే ముందే ప్రతి ఇంట జాతీయ జెండాను ఎగరవేయాలని సూచించారు. భారతీయులంతా సగర్వంగా తిరంగా యాత్రను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. భైంసా పట్టణంతోపాటు మండల కేంద్రాల్లో తిరంగా యాత్రను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ప్రతి బూత్ లో, స్వాతంత్ర దినోత్సవం వేళ జాతీయ జెండాను ఎగరవేయాలని సూచించారు. యాత్ర విజయవంతమయ్యేలా ప్రతి మండలానికి ఒక ఇన్చార్జి నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, రవి పాండే, ఘర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రావుల రామ్ నాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సాదు ప్రభాకర్, బిజెపి పట్టణ మండలాల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెనపహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ..

## స్టేషన్ లో నిర్వహిస్తున్న పోలీస్ రోల్ కాల్ లో పాల్గొన్న ఎస్పీ.

**పెన్ పహాడ్ ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్:**

పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుండి వచ్చిన పిటిషన్లను ఎప్పటికప్పుడు న్యాయబద్ధంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనిఅక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆయన అన్నారు.గ్రామ పోలీసు అధికారి బాధ్యతగా పని చేయాలిబాధితులకు వేగంగా, పారదర్శకంగా పోలీస్ సేవలు అందించాలి అని సూచించారు. పెనపహాడ్ మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లాఎస్పీ నరసింహ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ నందు నిర్వహిస్తున్న పోలీస్ రోల్ కాల్ కు హాజరై పరిశీలించారు. సిబ్బంది క్రమశిక్షణ, బాధ్యతతో ఉండి నేరాలను అరికడుతూ ప్రజలకు, బాధితులకు పోలీసు సేవలు వేగంగా అందించాలని సూచించారు, గ్రామ పోలీసు అధికారి బాధ్యత పని చేయాలని గ్రామాలను సందర్శిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని అన్నారు, గ్రామాల్లో ఏదైనా సమస్య ఉన్న, ఏవైనా అసాంఘిక చర్యలు, అక్రమ రవాణా జరిగిన వెంటనే సమాచారం సేకరించే విధానంగా సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్, ఫిర్యాదుల నిర్వహణ రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ కు వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడి అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు తీరు, ఫిర్యాదులపై సిబ్బంది స్పందిస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలో ఎలాంటి అక్రమ రవాణా సాగినా, అసాంఘిక కార్యకలాపాలు జరిగినా కఠిన చర్యలు తీసుకోవాలి. గంజాయి సరఫరా అవకుండా గంజాయి వినియోగించకుండా పాత నేరస్థులపై నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు.




బాధితులు ఏ సమయంలో, ఏ పరిస్థితిలో స్టేషన్‌కు వచ్చినా స్పందించి, వేగంగా పోలీస్ సేవలు అందించాలి. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. సమాజంలో మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది విధులు నిర్వహించాలి అని అన్నారు. మండలంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ముందస్తు ప్రణాళికలతో క్షేత్రస్థాయిలో పని చేయాలి, నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ భద్రత కల్పించాలి. సామాజిక అంశాలు, సైబర్ నేరాలు, ఇతర చట్టాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలి అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ లో పెనపహాడ్ ఎస్ఐ బాలు నాయక్ , ఏ ఎస్ ఐ రాములు ,మరియు స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జన్మదినాన ఉచిత హెల్మెట్ల పంపిణీతో ప్రజల ప్రాణ రక్షణకు అంకితమైన సూర్యతండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర

**వరంగల్ జిల్లా, ఆగస్టు 06, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి.**

జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా గీసుకొండ మండలం సూర్యతండ గ్రామ సర్పంచ్, సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రాఘవేంద్ర గ్రామంలోని ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. గీసుగొండ మండల తహసీల్దార్ రియాజుద్దీన్, గీసుగొండ ఎస్ఐ అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత అని, ప్రాణాలను కాపాడే రక్షణ కవచంగా హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. జన్మదినాన్ని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంతో నిర్వహించడం అభినందనీయమని, బానోతు రాఘవేంద్ర చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. 'ప్రాణం అమూల్యం... హెల్మెట్ మీ రక్షణ కవచం' అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, యువత, ప్రజాప్రతినిధులు, సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బూట్లు పంపిణీ

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండల పరిధిలోని గురుజాల్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులో భాగంగా గ్రామ సర్పంచ్ కమలమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా బూట్లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, బూట్లు, యూనిఫారాలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. విద్యార్థుల చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనీల్, కృర్షిదా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంతోష్ పాటిల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఎంపీడీవో కిషోర్ కుమార్, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ గౌరవానికి , స్వరాష్ట్ర సాధనకై తన జీవితానే అంకితం చేసిన మహనీయుడని సేవలను కొనియాడారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ కుమార్, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నారాయణ, సోమయ్య ,లక్ష్మణ్ రావు, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ, పిఎస్ ప్రధానోపాధ్యాయులు తాయప్ప, దేవేంద్రమ్మ,కార్యాలయ సిబ్బంది బాలు , ప్రియా వెంకటేష్,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పెన్‌పహాడ్ పీహెచ్‌సీలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

## తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళులు

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైద్యాధికారి డా. రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విద్య, సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమని తెలిపారు.కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ఆరోగ్య విస్తరణ అధికారులు తాడూరి వెంకన్న, భూతరాజు శ్రీనివాస్, ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ నాగులపాటి వెంకటరమణ, సువార్త ,యామిని,కరుణ,మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తామని ఆరోగ్య సిబ్బంది సంకల్పం వ్యక్తం చేశారు.



# లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

## - నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**సుల్తానాబాద్ ఆగస్టు-06 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు రజక నగర్‌లో గత కొంతకాలంగా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లయ్య, కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, విద్యుత్ శాఖ ఫోర్‌మెన్ మామిడి శంకరయ్య పటేల్, ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రజక నగర్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్య కారణంగా గృహ వినియోగదారులు, వ్యాపారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను గుర్తించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ గాజుల రాజమల్లయ్య మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా ఇకపై విద్యుత్ సరఫరా మెరుగుపడి లో వోల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తామని, రజక్ నగర్ అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ ఒత్తిడి సమతుల్యమై వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం కావడంతో రజక నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్య పరిష్కారానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల హరీష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# ఆలయాల నిర్మాణానికి కోటి యాభై లక్షల రూపాయల నిధులు టెండర్ ప్రక్రియ పూర్తి త్వరలో పనులు ప్రారంభం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్....**



ముధోల్ నియోజకవర్గం లో ఆలయాల నిర్మాణానికి కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ సైతం పూర్తి అయినట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడం జరిగిందని పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. ముధోల్ మండలంలోని జగదాంబ సేవాలాల్ టెంపుల్ ఎడ్ బిడ్ తండాకు 22 లక్షల 14,311 రూపాయల నిధులు, కుబీర్ మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ కు 8,28,494 నిధులు, బాసర మండలంలోని దోడాపూర్ గ్రామంలో మహాదేవ్ మందిర కళ్యాణ మండపానికి 22 లక్షల 75 వేల రూపాయల నిధులు, నర్సాపూర్ మండలంలోని గొల్లమాడ బీరప్ప ఆలయ పునర్నిర్మాణానికి 18 లక్షల 33 వేల రూపాయల నిధులు, తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి 32 లక్షల 71,963 రూపాయల నిధుల తో పనులు దక్కించుకోవడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయాల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రి విన్నవించడంతో నిధులు ఇచ్చారన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి మంత్రులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# పశువైద్య కేంద్రంలో వైద్య సేవలపై రైతుల ఆగ్రహం..

## వైద్యుడి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**నర్సంపేట పట్టణంఆగస్టు 06, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి.**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం గురజాల గ్రామంలోని గ్రామీణ పశువైద్య కేంద్రంలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని పశు యజమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విధులకు వైద్యుడు నిర్ణీత సమయానికి హాజరు కావడం లేదని, ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొనడంతో పశువులను తీసుకుని వచ్చే రైతులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. ఆస్పత్రికి తీసుకొచ్చిన పశువులకు చికిత్స అందించకుండా "నర్సంపేట ప్రభుత్వ పశువైద్యశాలకు వెళ్లండి" లేదా "ప్రైవేట్ మెడికల్ షాపుల్లో ఈ మందులు కొనుగోలు చేసి తీసుకురండి" అంటూ ప్రిస్క్రిప్షన్ రాసి పంపిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు అందుబాటులో లేకపోవడం, చికిత్స కూడా సకాలంలో లభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలంలో పశువులకు అంటువ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో గ్రామీణ పశువైద్య కేంద్రంలో వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. నోరులేని జీవాలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామీణ పశువైద్య కేంద్రంలో వైద్యుడు విధులకు క్రమం తప్పకుండా హాజరై పూర్తి స్థాయిలో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, రైతులు చేస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు తేల్చి, నిర్లక్ష్యం తేలితే సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని పశు యజమానులు డిమాండ్ చేస్తున్నారు.



# అమ్మ పాలే బిడ్డకు అమృతం! బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు చిన్నారుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష!

## - నవజాత శిశువులకు సంపూర్ణ పౌష్టికాహారం

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఆగస్టు 6**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం పరిధిలోని కామారం తండాలో సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు, మరియు చిన్నారికి అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించురూ సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్ శంకరంపేట ఎం పి ఓ వినోద్ కుమార్, మాట్లాడుతూ అమృతం లాంటి బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా లాంటిది. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా గర్భసయ్య క్యాన్సర్ వంటి వ్యాధులు తగ్గుతాయి తల్లి బిడ్డల బంధం ఏర్పడుతుంది. ఆరు నెలలు నిండిన తర్వాత కేవలం తల్లి పాలు మాత్రమే సరిపోవు అందుకే ఏడో నెలలో అడుగుపెట్టంగానే అంగన్వాడి కేంద్రాల్లో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహిస్తారు. అన్నప్రసన రోజు నుండి బిడ్డలు తల్లిపాలతో పాటు మెత్తటి ఉగ్గు బాగా ఉడికించిన పప్పుతో అన్నం తినిపించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్, ఎంపీ ఓ వినోద్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ పద్మ, అంగన్వాడీ టీచర్లు బి శాంతి, రమణి, జి శాంత తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు



## టిజి సిపిగెట్2026లో పాలెం ఎస్ వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి 110వ రాష్ట్ర ర్యాంకు

ఎం.ఎస్‌సి. భౌతిక శాస్త్రం ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన పనుగంటి బాలరాజు

**నాగర్ కర్నూల్, నేషనలిస్ట్ వాయిస్**



నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) విద్యార్థి తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష లో విశేష ప్రతిభ కనబరిచాడు. కళాశాలలో బి.ఎస్‌సి. పూర్తి చేసిన పనుగంటి బాలరాజు ఎం.ఎస్‌సి. భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) విభాగ ప్రవేశ పరీక్షలో 110వ రాష్ట్ర ర్యాంకు సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడు. విద్యార్థి హాల్‌టికెట్ నంబర్ 69158280067.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు బాలరాజును అభినందించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించగలరని ఈ ఫలితం నిరూపించిందన్నారు. ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు బి. వెంకటేష్ మాట్లాడుతూ, బాలరాజు సాధించిన రాష్ట్ర ర్యాంకు కళాశాల విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్యసాధన కోసం నిరంతర కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు తప్పక సొంతమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థి సాధించిన ఈ ఘన విజయంపై కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విజయం కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొంటూ, రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రధానోపాధ్యాయుడి వివాహ వార్షికోత్సవం.. తిథి భోజనం

**నర్సంపేట పట్టణం ఆగష్టు 06,నేషనలిస్ట్ వాయిస్. ప్రతినిధి.**

వరంగల్ జిల్లా నర్సంపేట,పట్టణం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణ తన 33వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల సమక్షంలో ఆదర్శవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తిథి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రత్యేక భోజనంతో పాటు యాపిల్ పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పుష్టికరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యుల జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు తదితర శుభ సందర్భాల్లో తిథి భోజన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పాఠశాల పట్ల ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు కలిసి ప్రధానోపాధ్యాయులు ఐ. రామకృష్ణ దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాలను దత్తత తీసుకుని విద్యాభివృద్ధికి సహకరిస్తున్న డాక్టర్ వేములపల్లి సుబ్బారావు దంపతులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్‌కు అధికారిక గౌరవం కల్పించాలి: దేవోజు సదానందం

**నర్సంపేట పట్టణం, ఆగష్టు 06, నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి.**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఆయనకు ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించి, జయంతి లేదా వర్ధంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ విశ్వకర్మ మాజీ అధ్యక్షుడు దేవోజు సదానందం కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. తొలి దశ నుంచి తెలంగాణపై జరిగిన అన్యాయాలు, వివక్ష, దోపిడీలపై ఐదు దశాబ్దాలకుపైగా నిరంతరం పోరాడిన మహనీయుడు జయశంకర్ అని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మ వర్గాలకు చెందిన పలువురు ప్రాణత్యాగాలు చేశారని, తొలి దశలో మారోజు వీరన్న, మలిదశలో కాసోజు శ్రీకాంతాచారి, తొగరు రాజ్‌కుమార్ వంటి ఉద్యమకారుల త్యాగాలను రాష్ట్రం మరువకూడదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర విశిష్టమైనదైనా, వారికి తగిన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు విశ్వకర్మలను రాజకీయంగా ఉపయోగించుకున్నప్పటికీ, వారి సంక్షేమం కోసం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్‌కు అసెంబ్లీలో విగ్రహం ఏర్పాటు చేయకపోవడం, జయంతి లేదా వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడం విచారకరమన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వకర్మల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చేతివృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి విశ్వకర్మ చేతివృత్తిదారుకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల కమిటీలో విశ్వకర్మలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురిమిళ్ల సుదర్శనాచారి, గౌరవ అధ్యక్షులు కేసోజు రావన్న, మొగలోజు కోటిలింగాచారి, శ్రీపెల్లి రవి, భద్రయ్య, రవీందర్, వడ్యాలపు నరేష్, కాసుల యుగంధర్, పబోజు సత్యనారాయణ, కాసుల లింగాచారి, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

- లేనిచో కరెంట్ బిల్లులు చెల్లించం

- సర్పంచుల ఫోరం అధ్యక్షుడు - కౌడగాని రాజేష్

**నేషనలిస్ట్ వాయిస్ కమలాపూర్**

గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసే వరకు విద్యుత్ బిల్లులు చెల్లించబోమని కమలాపూర్ మండల సర్పంచులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు గురువారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి వినతిపత్రం సమర్పించారు. సర్పంచులు మాట్లాడుతూ, తాము ఎన్నికైన రోజు నుంచి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల హయాంలో పేరుకుపోయిన విద్యుత్ బిల్లుల బకాయిలను ప్రస్తుత సర్పంచులతో చెల్లించాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా పాత బకాయిల చెల్లింపులకే వినియోగించాలని అధికారులు సూచించడం వల్ల గ్రామాభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రానున్న 16వ ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్ బిల్లుల చెల్లింపులకు మళ్లిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎలా చేపట్టాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసే వరకు విద్యుత్ బిల్లులు చెల్లించబోమని మండలంలోని సర్పంచులంతా ఏకగ్రీవంగా నిర్ణయించి ఎంపీడీవోకు తీర్మానం అందజేసినట్లు తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీలపై ఉన్న మొత్తం విద్యుత్ బిల్లుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వమే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం. మహేశ్వర్, కాడగాని రాజేష్, ర్యాకం శ్రీనివాస్, కుమ్మరి కువర్, అపజాత, కె. కవిత, నాగెల్లమ్మతో పాటు కమలాపూర్ మండలానికి చెందిన పలువురు సర్పంచులు పాల్గొన్నారు.




## ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలు తొలగించిన విద్యుత్ అధికారులు

**పెన్‌పహాడ్, ఆగస్టు 6 నేషనలిస్ట్ వాయిస్:**

మండల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు, తీగలను విద్యుత్ శాఖ సిబ్బంది కలిసి ఉమ్మడిగా తొలగించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్ల బేస్‌మెంట్లు, విద్యుత్ స్తంభాల చుట్టూ పిచ్చిమొక్కలు భారీగా పెరిగాయన్నారు. వీటివల్ల షార్ట్ సర్క్యూట్లు జరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు వివరించారు. ఎక్కడైనా తీగలు చెట్ల కొమ్మలకు తగులుతున్నా, విద్యుత్ స్తంభాల వద్ద ప్రమాదకరంగా మొక్కలు పెరిగినా వెంటనే స్థానిక సిబ్బందికి సమాచారం అందించాలని ఏఈ శ్రీనివాస్ వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు




## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డి...

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ఆగస్టు 6.**

ఇంట్లో అస్వస్థకు గురై నాలుగు రోజులు మృత్యువు తో పోరాడి మరణించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నాయకుడు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య.



## మారుమూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**

మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, చికిత్స విధానం, ప్రసూతి సేవలు, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర వైద్యం అందించాలని, వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గిరిజన, మారుమూల గ్రామాల ప్రజలు ఆరోగ్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవాభావంతో పనిచేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతినెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని,బ్లడ్ శాంపిల్స్ ఎన్ని సేకరిస్తున్నారని, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల పైన దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు సూచించారు.ప్రసవ గది, ల్యాబొరేటరీ గది, నీ పరిశీలించారు. రికార్డులను కూడా ఈ సందర్భంగా పరిశీలించి ఓపి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ వెంట లింగాల తహసిల్దార్ వెంకటేష్, వైద్యాధికారులు డాక్టర్ భూపాల్, డాక్టర్ ప్రశాంత్ . లింగాల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ , పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. వైద్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బీటీ ,సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



మండల పరిధిలోని గురుజాల గ్రామంలో బీటీ ,సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభించారు.మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో 2 కిల్లో మీటర్ల మేర బీటీ ,సీసీ రోడ్డు పనులకు గాను 2 కోట్ల 45 లక్షల నిధులు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు సంతోష్ పాటిల్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సరైన రోడ్డు వ్యవస్థ లేకపోవడంతో ప్రయాణికులు , గ్రామస్తులు అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నమన్నారు.ఈ రోడ్డు ప్రారంభం పనులతో ఇబ్బందులు తొలగిపోతాయని, సుమారు 15 రోజులలో రోడ్డు పనులు పూర్తియి వినియోగంలో రానుందన్ని గ్రామాభివృద్ధి సహకరించిన మంత్రి కి సంతోష్ పాటిల్ ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా గ్రామానికి నూతన బీటి రోడ్డుతో ప్రయణ కష్టాలు తీరడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.14 లక్షల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్...

బొలెరోలో రహస్య బాక్సుల్లో తరలింపు..గంజాయి, వాహనం, సెల్‌ఫోన్లు స్వాధీనం..

**నర్సంపేట, పట్టణం ఆగస్టు 06, నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి**

ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న రూ.14 లక్షల విలువైన 28 కిలోల ఎండు గంజాయిని వరంగల్ జిల్లా నర్సంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5 మధ్యాహ్నం ఒడిశా నుంచి భద్రాచలం మహబూబాబాద్‌నర్సంపేట మీదుగా బొలెరో వాహనంలో గంజాయి తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం మహబూబాబాద్ బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపగా, అందులో ఉన్న ముగ్గురిలో ఒకరు పరారయ్యాడు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, వాహనం కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య బాక్సుల్లో గంజాయిని దాచిపెట్టి తరలిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ సమక్షంలో ఆ బాక్సులను తెరిచి పరిశీలించగా 28 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. నిందితులు అమృత్ బైద్యాయ్, పుజూర్ రాయ్‌లు ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందినవారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 28 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను గురువారం కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుని విజయవంతంగా కేసును ఛేదించిన నర్సంపేట పోలీసు బృందాన్ని నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందించారు.అవసరమైతే ఇదే వార్తను సాక్షి శైలి లేదా ఆంధ్రజ్యోతి శైలిలో కూడా మార్చి ఇవ్వగలను.



## హుజూరాబాద్ పరిధిలో 16 అంగన్‌వాడీ టీచర్ పోస్టులు: రిజర్వేషన్ల (కులాల) వారీగా ఖాళీల వివరాలు

**హుజూరాబాద్ ఆగస్టు 06 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 5 మండలాల్లో ఖాళీగా ఉన్న 16 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి సీడీపీఓ ఎం సుగుణ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇంటర్మీడియట్ అర్హత గల స్థానిక మహిళలు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్ల వారీగా ఖాళీగా ఉన్న కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి: ఓసీ (జనరల్) 4 పోస్టులు సైదాపూర్-1, గొడిశాల-1, గంగ్రపల్లి (ఎక్స్-సర్వీస్‌మెన్/ఓసీ), హుజూరాబాద్ మున్సిపల్ 3వ వార్డు (కుమ్మరివాడ) కేంద్రాల్లో ఖాళీలు ఉన్నాయి. బీసీ (వెనుకబడిన తరగతులు) 4 పోస్టులు గంగ్రపల్లి ఒడ్డెరవాడ (బీసీ-ఏ), గడ్డివానిపల్లి (బీసీ-సీ), రాంపూర్ గొల్లపల్లి (బీసీ-డీ), బిజిగిరి షరీఫ్ మొల్లపల్లి (బీసీ-ఈ) కేంద్రాల్లో ఖాళీలు ఉన్నాయి. ఎస్సీ (షెడ్యూల్డ్ కులాలు) 5 పోస్టులు సైదాపూర్-2 (ఎస్సీ గ్రూప్-2), గొడిశాల-2 (ఎస్సీ గ్రూప్-2), వెంకటేశ్వర్లపల్లి గోవిందాపూర్ (ఎస్సీ గ్రూప్-2), దుద్దెనపల్లి-1 (ఎస్సీ గ్రూప్-3), సర్వాయిపేట (ఎస్సీ గ్రూప్-3) కేంద్రాల్లో ఖాళీలు ఉన్నాయి.ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) 1 పోస్టు నాగంపేట కేంద్రంలో ఖాళీ ఉంది ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు) 1 పోస్టు శాలపల్లి కేంద్రంలో ఖాళీ ఉంది. దివ్యాంగుల కోటా (అంధత్వం/వీహెచ్) 1 పోస్టు రెడ్డిపల్లి కొత్తపల్లి కేంద్రంలో ఖాళీ ఉంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656